

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 09 నవంబర్ 2023 పేజీలు: 10


## విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలను అది రోహించాలి

- యూనివర్సిటీ విద్యార్థులు దేశ అత్యున్నత స్థాయికీ చేరాలి
- ఎంజి యూనివర్సిటీ స్నాతకోస్తవంలో గవర్నర్ తమిళిసై సుందర రాజన్




**నల్గొండ నవంబర్ 8(మనం న్యూస్)** విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలంగాణ గవర్నర్ తమిళ సై సౌందర రాజన్ అన్నారు. బుధవారం మహాత్మా గాంధీ యూనివర్సిటీలో నిర్వహించిన స్మార్తకోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి ఆచార్య ఎస్‌రామచంద్రం, ముఖ్యఅతిథులుగా హాజరై విద్యార్థులకు పీహెచ్డీ, డిగ్రీలను, బంగారు పతకాలను అందించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎంజియు ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి గత విద్యా సంవత్సరాల్లో విశ్వవిద్యాల యంలో జరిగిన అభివృద్ధి మరియు సాధించిన విజయాలను వివరించారు. 2018 -19, 2019 20, 2020-21 విద్యా సంవత్సరాలలో **మిగతా 2లో...**

# బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం

- అవినీతి అక్రమార్కుల రాజ్యాంగ గులాబీ పార్టీ మారింది
- దొరల పాలనకు చరమగీతం పాడేందుకు బహుజనులు నడూం బిగించారు
- నామినేషన్ పత్రాలను పెద్దమ్మ తల్లి, ముస్లీం, క్రైస్తవ ప్రార్థనలతో ఆశీర్వాదం
- జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లమీదుగా 500 మందితో భారీ ర్యాలీ
- బహుజన సమాజ్ పార్టీ తరుపు నామినేషన్‌ను దాఖలు చేసినః వట్టె జానయ్య



**సూర్యాపేట నవంబర్ 08 మనం ప్రతినిధిః** బిఆర్ఎస్ పార్టీకి మరో ముప్పై రోజుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ విమర్శించారు...... బుధవారం జిల్లా కేంద్రంలోని బిఎస్పీ పార్టీ కార్యాలయంలో నామినేషన్ పత్రాలతో సర్వమత ప్రార్థనలు చేశారు. అంతకు ముందు గాంధీ నగర్‌లోని పెద్దమ్మ తల్లి వద్ద వేద పండితులతో అమ్మవారి ముందు నామినేషన్ పత్రాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు..... ప్రధాన కూడళ్లలో గల తెలంగాణ తల్లి, జ్యోతిరావ్ ఫులే, మహాత్మా గాంధీ, బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి 500 మంది కార్యకర్తలతో భారీ ర్యాలీగా తరలివెళ్లి బహుజన్ సమాజ్ పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎలక్షన్ అధికారిని కలిసి



నామినేషన్‌ను సమర్పించారు.... ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ...... 29 సంవత్సరాలుగా సూర్యాపేట నియోజకవర్గంలో అవినీతి అక్రమాలు యదేచ్ఛంగా కొనసాగుతున్నాయని **మిగతా 2లో...**


## వీడిన మహిళ హత్యకేసు మిస్టరీ



**సూర్యాపేట, నవంబర్08(మనం న్యూస్)ః** ఈనెల 5వ తేదిన పట్టణంలోని సీతారాంపురం కాలనికి చెందిన స్వరూపరాణి హత్యకు గురైన విషయం తెలిసిందే. కేసుకు సంబంధించి విచారణ చేపట్టిన పట్టణ పోలీస్ అధికారులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చుట్టుపక్కన వారిని విచారించి నేరస్తుని గుర్తించి హత్య కేసు మిస్టరి చేదించారు. ఈహత్యకు సంబంధించి బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రాహుల్ హేగ్డే, డీఎస్పీ నాగభూషణం నిర్వహించిన విలేకరుల సమావేశంలో హత్యకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అనుములపురి రాజ్‌కుమార్ తండ్రి రాములు (60), వృత్తి వ్యవసాయం, గ్రామం. అనాజిపురం, మండలం పెన్‌పహాడ్ 10సంవత్సరాల క్రితం తన సొంత చెల్లి మృతురాలు అనుములపురి స్వరూపరాణి వద్ద తన దండ్రి పేరు మీద గల 300గ.జల ప్లాట్ కాగితాలు కుదాపెట్టి రూ. 50వేల రూపాయాలు అప్పులగా తీసుకున్నారు. గత 6నెలల నుండి తీసుకున్న అప్పును తిరిగి ఇస్తానని తన చెల్లి స్వరూపరాణికి చెప్పి ప్లాట్‌కు సంబంధించిన కాగితాలు తిరిగి ఇవ్వమని కొరగా మృతురాలు స్వరూపరాణి కాగితాలు లేవు ఏమిలేవని బుకాయించి ఇది తండ్రి సంపాదించిన ఆస్తి ఇందులో నాకు కూడా **మిగతా 2లో...**

## సూర్యాపేట జిల్లాలో 24 నామినేషన్‌లు దాఖలు





**సూర్యాపేట నవంబర్ 08 మనం ప్రతినిధిః** సూర్యాపేట జిల్లాలో బుధవారం 4 నియోజకవర్గాలకు సంబంధించి 24 నామినేషన్‌లు స్వీకరించామని కలెక్టర్ ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావ్ తెలిపారు. ఈ సందర్భంగా హుజుర్‌నగర్ నుండి ఆరెండ్ల జ్యోతి ధర్మసమాజ్ పార్టీ, పిల్లలమర్రి లావాణ్య పిరమిడ్ పార్టీ ఆఫ్ఇండియ, గంగిరెడ్డి కోటిరెడ్డి, ఉపేందర్, తండుజాజుల శ్రీకాంత్‌లు ఇండిపెండెంట్‌లుగా 3, చల్ల శ్రీలత భారతీయజనతా పార్టీ నుండి, కోదాడ సంబంధించి బిఆర్ఎస్ పార్టీ బొల్లం మల్లయ్య యాదవ్, కొల్లు లక్ష్మీ నారాయణరావు, షేక్ మస్తాన్ ఇండిపెండెంట్‌లుగా, పిల్లుట్ల శ్రీనివాస్ బిఎస్పీ, సంపంగి ఆశోక్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా, పచ్చిపాల రామకృష్ణ, చక్కరాల లింగయ్య ఇండిపెండెంట్‌లుగా, సూర్యాపేట నుండి వట్టె జానయ్య బిఎస్పీ, బండారు నాగరాజు కార్మిక యువ చైతన్య సమితి, ఆర్రురి వెంకటేశ్వర్లు ఇండిపెండెట్,వరికుప్పల వెంకన్న ఎంసిపిఐ, చెరుకు కిరణ్‌కూమార్ ధర్మసమాజ్‌పార్టీ, మారం వెంకట్‌రెడ్డి ఇండిపెండెంట్, మచ్చ వీర కూమారి ధర్మసమాజ్ పార్టీలతో పాటు, తుంగతుర్తి నుండి జవహార్ కొమ్ము ఇండిపెండెంట్ బైగరి అనంతయ్య యువతులసి పార్టీ, కొంగరి మల్లయ్య ఇండిపెండెంట్‌తో కలిసి నామినేషన్లను అభ్యర్థులను స్వీకరించడం జరిగిందని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో అందరికీ సముచిత స్థానం

- ఎంపీ ఉత్తమ్ మాజీ ఎమ్మెల్యే చంద్రరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన తమ్మర 4 వార్డు కౌన్సిలర్ సామినేని ప్రమీల రమేష్,3 వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్
- తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మంచి రోజులు రానున్నాయి...ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే చంద్రరావు



**కోదాడ,నవంబర్ 08మనం న్యూస్:** కాంగ్రెస్ పార్టీలో చేరిన అందరికీ సముచిత స్థానం ఉంటుందని ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే చందర్రావులు అన్నారు. పట్టణ పరిధిలోని తమ్మర బండపాలెం బిఆర్ఎస్ పార్టీ 4 వార్డు కౌన్సిలర్,మాజీ సర్పంచ్ సామినేని ప్రమీల రమేష్, 3 వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్ (టిడిపి) బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎంపీ ఉత్తమ్ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఈ సందర్భంగా ఎంపీ ఉత్తమ్ మాట్లాడారు బిఆర్ఎస్ పార్టీ నియంతృత్వ విధానాలకు విసిగిపోయి నాయకులు కార్యకర్తలు **మిగతా 2లో...**

### బీసీ బందు దళిత బందుకు అర్హులందరికీ అందిస్తా

- ఎన్నికల ప్రచారంలో గొంగిడి సునీత

10లో

### నల్గొండలో కాంగ్రెస్‌కు భారీ షాక్

-మూకుమ్మడిగా రాజీనామాలు చేసిన నాయకులు

9లో

### అట్టహాసంగా కుంభం అనిల్ కుమార్‌రెడ్డి నామినేషన్

10లో

## వీడిన మహిళ హత్యకేసు మిస్టరీ

(మొదటి పేజీ తరువాయి)

సమాన హక్కు ఉంది అంటూ రాజ్‌కుమార్‌కు చెప్పింది. మీకు ఇచ్చిన డబ్బులకు వడ్డీ లెక్క కడితే తనక పెట్టిన మీప్లాట్‌కి లెక్క సరిపోతుందని ఇంకా నీకు ప్లాట్ ఎక్కడిదని ఎవ్వరికి చెప్పుకుంటావో చెప్పుకో ప్లాట్ కాగితాలు ఇవ్వనంటూ తెలపడంతో కొపం పెంచుకున్న నేరస్తుడు రాజ్‌కుమార్ లాభం లేదని తన చెల్లి స్వరూపరాణిని చంపి ప్లాట్ కాగితాలను మృతురాలి మెడలో ఉన్న బంగారంను దొంగలించుకోవాలని నిర్ణయించుకోని ఈనెల 5వ తేది సాయంత్రం మృతురాలు స్వరూప నివాసనికి వెళ్లి ఆమె ఒంటరిగా ఉన్నది చూసి ఇనుప బద్దెతో తలపై విచక్షణరహితంగా కొట్టి మెడ మిద ఉన్న పుస్తెలా తాడును తీసుకొని అక్కడే ఉన్న దుస్తువులకు నింపు అంటించి మృతురాలి మొఖం మీద పడవేసి పారిపోయాడు. కేసును చకాచక్యంగా చెదించిన పట్టణ సీఐ రాజశేఖర్, ఎస్ఐ మహేంద్రనాథ్, హెడ్‌కానిస్టేబుల్ కృష్ణ, కర్ణాకర్, సైదులు, సిబ్బంది ఆనంద్, సైదులు, మధులను ఎస్పీ అభినందించి రివార్డు ప్రకటించారు.

## ప్రత్తిలో అధిక సాంద్రత పద్ధతి సాగుపై అవగాహన కార్యక్రమం



**తిరుమలగిరి, నవంబర్08(మనం న్యూస్):** ప్రత్తిలో అధిక సాంద్రత పద్ధతి సాగుపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి ఇంఛార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి. నరేష్ మాట్లాడుతూ ప్రత్తి సాగులో చేపట్టవల్సిన మెళుకవల గురించి యాంత్రీకరణ పద్ధతుల గురించి తెలిపారు. అధిక సాంద్రత పద్ధతి పత్తి సాగు అవలంబించడం ద్వారా జాతీయ ఆహార భద్రత మిషన్ నుండి నేరుగా రైతు ఖాతాలకి విత్తనాలు మొక్క శాకీయ పెరుగుదలను నివారించడానికి వాడే మెపిక్యాటు క్లోరైడ్, సమగ్ర సస్యరక్షణ చర్యలు పెట్టడం ద్వారా అయ్యే ఖర్చు సుమారుగా ఒక ఎకారినికి రూ. 6వేల వరకు రైతు ఖాతాలోకి నేరుగా వేస్తారని తెలిపారు. ఆనంతంరం రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో రాశి సీడ్స్ ప్రాజెక్ట్ ఆఫీసర్ టి.నరేష్, కృషి విజ్ఞాన కేంద్రం యంగ్ ప్రొఫెషినల్స్ విక్రమ్, సంతోష్, మౌనిక, రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం



**జాజిరెడ్డిగూడెం, నవంబర్08(మనం న్యూస్):** రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దరూరి యోగానంద చార్యులు అన్నారు. బుధవారం జాజిరెడ్డిగూడెం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన కార్యక్తులు 250మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి పార్టీ జెండాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మామిడి సత్యనారాయణ, తాటిపాముల జలేందర్, కుంభం యాగయ్య, బండారి నారాయణ, మామిడి రాజ్‌కుమార్, మామిడి విజయ్‌కుమార్, సైదుల కిరణ్‌కుమార్, బట్టమెకల రామల్లుతో పాటు మరికొంత మంది పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యాక్షులఅనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, యూత్ అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, దాసరి సోమయ్య, నర్సింగ కృష్ణమూర్తి, ఎంపీటీసీ నర్సింగ నాగమ్మ, గుడిపెల్లి సోమిరెడ్డి, ఎల్లెంల కొమిరెల్లి, రింగు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

పేట సంపదను దోచుకున్న మంత్రి జగదీష్‌రెడ్డి బహుజనులను చిన్న చూపు చూశారని ఆవేదన వ్యక్తం చేశారు. మెయిన్ రోడ్డు మరమ్మత్తుల పేరుతో నాలున్నర సంవత్సరాలు వ్యాపారం చేసుకునే వారిని తీవ్ర ఇబ్బందులకుగురి చేశారని కనీసం నష్టపరిహారం కూడా చెల్లించకపోవడంతో చిన్న కుటుంబాలు రోడ్డునపడ్డాయని తెలిపారు. మంత్రి జగదీష్‌రెడ్డి పాలనలో ఆర్యవైశ్య వ్యాపారులకు ఇష్టమొచ్చినట్లుగా పన్నులను విధించి కట్టకుంటే ఇండ్లకు తాళాలు చేసిన సందర్భాలు ఉన్నాయని, బిఎస్పీ పార్టీ గెలిస్తే వీటన్నింటిని తొలగిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ కార్యలయాలలో నూతనంగా ఏర్పాటు అయిన కాంట్రాక్ట్ ఉద్యోగాలను అమ్ముకుని కోట్లలో డబ్బును సంపాధించారని ఆరోపించారు.... 46 జీవో ద్వారా నిరుద్యోగుల పొట్టగొట్టి, ఆంధ్రవారికి మేలు చేసేవిధంగా చూస్తున్నారన్నారు... గ్రూపు పరీక్షలు రద్దు చేయడంతో విద్యార్థులు మానసికంగా కృంగిపోయి ఆత్మహత్యలు చేసుకుంటే ప్రేమ పేరుతో మరణించారని ఆరోపించడం సిగ్గు చేటని అన్నారు. నావైపు నిలబడ్డ ఎంతో మంది ప్రజాప్రతినిధులను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని, అయిన నచ్చిన పార్టీలో ఉన్న బహుజన బిడ్డలంతా తనకే మద్దతు తెలుపుతున్నారని ఆశాభావం తెలిపారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి తను గెలిస్తే కృషి చేస్తానని మౌళిక వసతులను శాస్వతంగా పరిష్కరిస్తానని, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొండ బీమయ్య గౌడ్, నియోజకవర్గ ఇంచార్జ్ వట్టె రేణుక, కౌన్సిలర్ గండూరి పావని, పట్టణ అధ్యక్షుడు కృపాకర్, నాయకులు లింగానాయక్, గండూరి రాధిక రమేష్, భూక్యా కాంత, మల్లయ్య, కవిత, శ్రీను, ఇందిర, మల్లయ్యయాదవ్, శ్రీనివాస్, లింగస్వామి, నాగేశ్వర్రావు, ఉమ, శ్రీనివాస్, పద్మ వెంకన్న, సుమన్, చాంద్ పాషా, మీర్ అక్బర్, తదితరులు పాల్గోన్నారు.



**బిఎస్పీలో చేరిన గౌడ సంఘం అధ్యక్షుడు**

పట్టణానికి చెందిన అనంతుల శ్రీనివాస్‌గౌడ్ బుధవారం బిఎస్పీ కార్యాలయంలో ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ సమక్షంలో పార్టీ కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ...... బహుజ నుల అభివృద్ధి కోసం పాటుపడుతున్న బిఎస్పీ పార్టీకి గౌడ కులస్థుల మద్దతు ఎప్పటికి ఉంటుందని తెలిపారు. చేరిన వారిలో లలిత, అంజయ్య, కళ్యాణి, తదితరులు ఉన్నారు.

**నామ ప్రవీణ్‌కు నివాళులు అర్పించిన వట్టె**

ఇటివల సూర్యాపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు నామ ప్రవీణ్ గుండెపోటుతో మరణించడంతో బుధవారం స్థానిక బాలాజీ ఫంక్షన్‌హాలులో మృతుని దశదిన కర్మకు హజరై నివాళులు అర్పించారు. అనతంరం నిమ్మికల్ గ్రామానికి చెందిన బెల్లంకొండ రామచంద్రు దశదిన కర్మకు హజరై నివాళులు అర్పించారు.

# విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలను అది రోహించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డిగ్రీలను అందించారు. మొత్తం 17 మంది విద్యార్థులు డాక్టరేట్ పట్టాను, 40 మంది విద్యార్థులు బంగారు పథకాలను అందుకున్నారు. విద్యార్థుల యొక్క కృషి మరియు అంకిత భావాన్ని గుర్తించి అర్హులైన విద్యార్థులకు డిగ్రీలు బంగారు పథకాలను ప్రధానం చేయడంతో ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది అన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ డాక్టర్ తమిళిసై సుందరరాజన్ ఉద్వేగభరితమైన ప్రసంగం చేశారు, దీనిలో ఆమె స్వామి వివేకానంద యొక్క జ్ఞానాన్ని ఉద్ఘాటించారు, నిజమైన విద్యలో జ్ఞాన సముపార్జన మాత్రమే కాకుండా ఒక వ్యక్తి యొక్క గుణాన్ని పెంపొందించడం మరియు ఆధ్యాత్మిక వృద్ధిని కూడా నొక్కిచెప్పారు. ఆమె జాతీయ విద్యా విధానం 2020కి అనుగుణంగా విద్య పట్ల తన దృష్టిని వ్యక్తం చేసింది, కలుపుగోలుతనం, సమానత్వం మరియు సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుంది.డాక్టర్ సుందరరాజన్ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రాణించాలని మరియు ఉన్నత విద్యను సమాజానికి అనుగుణంగా మరియు పోటీని పెంపొందించడంపై దృష్టి సారించి అత్యుత్తమ సంస్థగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల త్యాగాలకు కృతజ్ఞతలు తెలుపుతూ, కృషి యొక్క తిరుగులేని విలువను నొక్కి చెబుతూ వారి విద్యా ప్రయాణంలో పట్టుదలతో ఉండాలని ఆమె కోరారు.ఆమె విద్యార్థులు వారి ఆసక్తులను అన్వేషించమని, శ్రేష్ఠత కోసం కృషి చేయాలని మరియు ఉన్నత విద్య మరియు రోజువారీ అభ్యాసాల నిర్మూలనకు సహకరించాలని ప్రోత్సహించారు. డా. సుందరరాజన్ నల్గొండ జిల్లాలో బలమైన ఉనికిని కలిగి ఉన్న స్వావలంబనకు ప్రతీక అయిన ఖాదీని ప్రోత్సహించడం యొక్క ప్రాముఖ్యతను కూడా ఎత్తిచూపారు. ముగింపులో, గౌరవనీయమైన గవర్నర్ మరియు ఛాన్సలర్ మెరుగైన అభ్యాసం మరియు భాగస్వామ్యం కోసం పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్ అయిన ఛాన్సలర్స్ కనెక్ట్‌లో చిరాకలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో సానుకూలతను కొనసాగించాలని మరియు వారి ఆశయాలను ఎల్లప్పుడూ సాధించాలని ఆమె విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ ఆచార్య అల్వాల రవి, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మిర్యాల రమేష్, పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య లక్ష్మీకాంత రాథోడ్, ఎం ఎల్ సి శ్రీ నర్సిరెడ్డి, ఎంజీయూ పూర్వ రిజిస్ట్రార్లు ఆచార్య కట్ట ముత్యంరెడ్డి, ఆచార్య ఎం యాదగిరి, ఆచార్య తుమ్మ కృష్ణారావు, పాలకమండలి సభ్యులు డా ఆకుల రవి, డా కొప్పుల అంజిరెడ్డి, డా కె శ్రీదేవి, డా కోయ కోటేశ్వరరావు, బోయపల్లి కృష్ణారెడ్డి, శ్రీ సవేందర్ కుమార్, డా బిసూర్యనారాయణరెడ్డి, శ్రీ సోమ రమేష్. శ్రీ గోలి అమరేందర్‌రెడ్డి, వై ప్రశాంతి, ప్రిన్సిపాల్ డా అన్నపూర్ణ, డా రేఖ, మద్దిలేటి ప్రేమ్సాగర్ ఉపేందర్ రెడ్డి, దోమల రమేష్, బి సరిత, గు గు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో అందరికీ సముచిత స్థానం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. అల్ప బుద్ధి వారికి అధికారం ఇస్తే మంచివారిని పక్కకు పంపుతారు అని వేమన గతంలోనే చెప్పినారు ముఖ్యమంత్రి నోటా ఎమ్మెల్యే బొల్లం ఓటమి గతంలో కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యేల మీద అవినీతి మరకలేదు కానీ ఒక్కసారి ఎమ్మెల్యే అయి నియోజకవర్గ మొత్తం దోచుకున్నాడు గ్రామాలకు పట్టణాలకు మండలాలకు విశేష సేవలు అందించిన సామినేని ప్రమీల రమేష్,నరేష్ పార్టీ వీడి కాంగ్రెస్ లో చేరుతున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు.త్వరలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 75 స్థానాలతో అధికారంలోకి వస్తుందని తెలంగాణ ప్రజలకు మంచి రోజులు రానున్నాయి అన్నారు. ఎమ్మెల్యే పద్మావతిని గెలిపించిన వారం రోజులలో కోదాడలో వంద పడకల హాస్పిటల్ చేస్తానని అన్నారు.మాజీ ఎమ్మెల్యే చందర్రావు మాట్లాడుతూ సాండ్,ల్యాండు,మైన్స్,వైన్స్,మట్టి,గాంజా పోలీస్ పవర్ ఉపయోగించి దొరికిన కాడికి దోచుకున్నాడు ఇటువంటి ఎమ్మెల్యేను చిత్తుచిత్తుగా ఓడించి ఇంటికి పంపించాలని అన్నారు. అధికార పార్టీ నాయకులను కార్యకర్తలను పోలీస్ కేసులు పెట్టి ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన ఏకైక ఎమ్మెల్యే కోదాడ ఎమ్మెల్యే అని అన్నారు.ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతి మాట్లాడుతూ ఈనెల 10 సాయంత్రం కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ రోడ్ షో స్ట్రీట్ కార్నర్ మీటింగ్లు కోదాడలో నిర్వహిస్తున్నాము కావున పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే వ్యక్తిగత ప్రవర్తన శాసనసభ్యుడు ప్రవర్తన చాలా దుర్మార్గంగా ప్రమాదకరంగా ఉందని అన్నారు.అనంతరం సామినేని ప్రమీల రమేష్ మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో బీసీ నాయకుడు అని చెప్పుకొని ఓట్లు వేయించుకొని బీసీలనే అనేక రకాల ఇబ్బందులకు గురిచేస్తున్నాడు అటువంటి ఎమ్మెల్యేను కోదాడ నియోజకవర్గంలో చిత్తుచిత్తుగా ఓడించి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని 50 వేల మెజార్టీతో గెలిపించాలని అన్నారు. మా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన రెండు వేల మంది కార్యకర్తలకు ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉండి వారికి అండగా ఉంటామని అన్నారు. అనంతరం స్వామినేని నరేష్ మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గెలుపుకి శక్తివంచన లేకుండా పనిచేస్తానని అన్నారు. మా మాట నమ్మి ఇంతమంది జనం కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం కాపుగల్లు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ఎంపీటీసీ చలసాని శ్రీలత జగన్ 800 మంది బిఆర్ఎస్ కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీలో చేరినారు.ఈ కార్యక్రమంలో ఎర్నేని వెంకటరత్నం బాబు,ముత్తవరపు పాండురంగారావు,సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి,కేఎల్ఎన్ ప్రసాద్,తొండపు సతీష్,బుర్ర సుధారాణి పుల్లారెడ్డి,కనగాల రాధాకృష్ణ, నన్నేసాహెబు,వంగూరి ఏసుపాదం,షేక్ జానీ,డేగ శ్రీధర్,డేగ కొండయ్య,గరినే కోటేశ్వరరావు,పందిరి నాగిరెడ్డి,బాణాల నాగరాజు,మిగతా మండలాల జడ్పిటిసిలు,ఎంపీపీలు,కౌన్సిలర్లు,సర్పంచులు,వార్డు మెంబర్లు,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్‌తోనే సంక్షేమం సాధ్యం

**సూర్యాపేట నవంబర్ 08 మనం న్యూస్:** ఉమ్మడి రాష్ట్రంలో మహిళలు తాగునీళ్ల కోసం మైళ్ల దూరం నడిచివెళ్లేవారని, రైతులకు సాగు నీరు, విద్యుత్ కోసం అరిగోస పడ్డారని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సతీమణి సునీత అన్నారు. బుధవారం పట్టణంలో 4వ వార్డులో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... కేసిఆర్ రాకతో ప్రజల త్రాగు, సాగు నీరు, కరెంట్ కోసం అరిగోస పడ్డారని తెలిపారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండాపోయిందని 24 గం. విద్యుత్, స్వచ్ఛమైన త్రాగు నీరు, నిరంతరం రైతు సాగుకు నీరు అందిస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ అని తెలిపారు. రైతుబంధు, రైతుబీమా పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచినట్లు పేర్కొన్నారు. పార్టీకోసం కష్టపడి పని చేసే ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. వ్యక్తిగతంగా జగదీష్‌రెడ్డికి ఎవరితో విద్వేషాలు



లేవని, సమిష్టి కృషితో బిఆర్ఎస్‌ను బలోపేతం చేద్దామన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను దోపిడిదారులపాలు చేయవద్దని, అణగారిన వర్గాల అభ్యున్నతికి సిఎం కేసిఆర్ తోనే సాధ్యమన్నారు. మరోకసారి అధికారంలోకి వస్తే ప్రతి రేషన్‌కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం, వంటగ్యాస్ రూ. 400లకే ఇస్తామని హామి ఇచ్చారు.

**కాంగ్రెస్, బిజెపిలను వీడీ బిఆర్ఎస్‌లోకి**

సూర్యాపేట అభివృద్ధి, సంక్షేమం కోసం పని చేసిన మంత్రి జగదీష్‌రెడ్డికి మద్దతు తెలిపేందుకు ప్రతి ఒక్కరు వలస బాటబట్టారని మంత్రి వ్యక్తిగత సహాయకులు, రాష్ట్ర బిఆర్ఎస్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి మద్దతు తెలుపుతున్నామని కాంగ్రెస్, బిజెపిలను వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సంక్షేమానికే మా మద్దతని ముక్తకంఠంతో పలికారు. పార్టీలో చేరిన వారిలో బూర రాములు, సతీష్, నరసింహ, రవి, నాగయ్య, కార్తిక్, రాజు, చంటి, మహేంద్ర, చంద్రయ్య, ఉప్పల ఆనంద్ తదితరులు ఉన్నారు.

## ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

– వార్డుల్లో ఉత్తమ్ గెలుపుకై ఇంటింటి ప్రచారం





**హుజూర్‌నగర్,నవంబర్7,మనంన్యూస్:** పట్టణంలోని పలు వార్డులలో, బూత్‌లలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీ గెలిపించాలని కోరుతూ బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎన్నికల హామీలు 6గ్యారెంటీ పథకాలు 100శాతం అమలు చేస్తామన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు యరగాని నాగన్న, సాముల శివారెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, కస్తాల శ్రావన్‌కుమార్, బాచిమంచి గిరిబాబు, కోలపూడి యోహాన్, యడ్ల విజయ్, అమరబోయిన సతీష్, వీర్లపాటి గాయత్రి భాస్కర్, మదిర ప్రతాప్‌రెడ్డి, దాసా నాగేశ్వర్‌రావు, బచ్చు రామారావు, వేముల వరలక్ష్మినాగరాజు, సులువ చంద్రశేఖర్, జడ శ్రీనివాస్, పులిచింతల సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, చిట్యాల కృష్ణారెడ్డి, కంచర్ల ఆరవింద్‌రెడ్డి, దుగ్గి గుర్వమ్మ, దగ్గుపాటి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేస్తా ఆశీర్వధించండి

– ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు



**గరిడేపల్లి, నవంబర్8, మనంన్యూస్:** ఆలిండియా ఫార్వడ్ బ్లాక్ పార్టీ తరుపున సింహం గుర్తుపై ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ప్రచారంలో దూసుకెళ్తున్నారు. బుధ వారం హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని గరిడేపల్లి మండల పరిధిలోని సర్వారం, వెంకట్రాంపురం, రామలక్ష్మీపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిస్తే చేపట్టే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రచారంలో సింహం గుర్తుపై ఓటు వేయాలని ఓజో ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టానన్నారు. ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని స్థానికుడినైన తనను మీ బిడ్డగా గుర్తించి సింహం గుర్తుపై మీ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫార్వడ్ బ్లాక్ పార్టీ నాయకులు, ఓజో ఫౌండేషన్ టీం సభ్యులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్‌లో గెలిచేది బీఆర్ఎస్ పార్టీనే

– బీఆర్ఎస్‌లో ఆగని చేరికలు

– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

**హుజూర్‌నగర్/చింతలపాలెం,నవంబర్8,మనంన్యూస్:** హుజూర్‌నగర్ నియోజకవర్గంలో నాలుగున్నర సంవత్సరం కాలంలో జరిగిన అభివృద్ధి మళ్ళీ తనని గెలిపిస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మాజీ టీడీపీ నల్గొండ పార్లమెంట్ అధికార ప్రతినిధి సోమగాని నరేందర్, గోవిందపురం కాలనీకి చెందిన గింగిరెడ్డుల కుటుంబాలు బుధవారం వారి అనుచరులతో కలిసి ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని హుజూర్‌నగర్‌లో అత్యధిక మెజార్టీతో గెలుస్తామన్నారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చానన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**గరిడేపల్లి/చింతలపాలెంలో.....** మండల పరిధిలోని విజినేపల్లి గ్రామానికి చెందిన 10కాంగ్రెస్ కుటుంబాలు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గరిడేపల్లి మండల కేంద్రంలో బుధవారం నియోజకవర్గ గంగిరెద్దు



చింతలపాలెంలో చేరికలు

కులస్తుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్యఅథితిగా పాల్గొని మాట్లాడుతూ... అన్ని కులాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ఆర్థిక సాయం అందజేత



**నడిగుడెం నవంబర్ 08 మనం న్యూస్:** ఇటివల అనారోగ్యంతో మృతి చెందిన నడిగుడెం గ్రామానికి చెందిన చిలుకురి శ్రీనివాస్ చారి మృతి చెందారు. నిరుపేద కుటుంబమైన శ్రీనివాస్ చారి కుటుంబసభ్యులకు మండల ఉద్యోగుల తరుపున రూ. 19వేల ను ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మన్నెం నిరంజన్‌రెడ్డి, చారి, శ్రీనివాస్, అక్షపతి, తదితరులుపాల్గోన్నారు.

## బండ పల్లిలో బిజెపిలోకి చేరిక

**తిరుమలగిరి నవంబర్ 08 మనం న్యూస్:** మండల పరిధిలోని బండ పల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు సంబంధించిన కార్యకర్తలు బాజాపా అభ్యర్థి కడియం రామచంద్రయ సమక్షంలో బుధవారం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏపూరి పద్మ, నర్సింహచారి, ఎల్లయ్య, ఖాదర్, లింగయ్య, బాలకృష్ణ, తదితరులు ఉన్నారు.

## మూర్చవ్యాదితో వ్యక్తి మృతి



**తిరుమలగిరి నవంబర్ 08 మనం న్యూస్:** మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో బుధవారం మూర్చరావడంతో వ్యక్తి మృతి చెందారు. విషయంలోకి వెళితే నకిరేకల్ మండలం నోముల గ్రామానికిచెందిన ఎస్‌కే షబ్బీర్(35) మూర్చవ్యాదితో మృతి చెందినట్లు తెలిసింది. మృతుడు చిత్తుకాగితాలు, ప్లాస్టిక్ డబ్బాలు ఎరుకుని జీవనం సాగిస్తున్నాడు. మార్కెట్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కాంగ్రెస్‌లోకి చేరిక



**తిరుమలగిరి నవంబర్ 08 మనం న్యూస్:** మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఘరు వాపాస్ కార్యక్రమంలో భాగంగా హస్తం పార్టీ నుండి ఇటివలే బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన 14వ వార్డు కౌన్సిలర్ పత్తే పురం సుమలతసుధాకర్ దంపతులు తిరిగిబుధవారం కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అధ్యక్షుడు నరేష్ పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ భాస్కర్, విశ్వేశ్వర్, రాకేష్, రషీద్, ఉపేందర్ పాల్గోన్నారు.

## కాంగ్రెస్ గూటికి బిఎస్పీ మండల పార్టీ అధ్యక్షుడు

**నడిగుడెం నవంబర్ 08 మనం న్యూస్:** బహుజన సమాజ్‌పార్టీ



మండల పార్టీ అధ్యక్షుడు నేలమర్రి శ్యామ్ టిపిసిసి అధ్యక్షుడు కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మవతి సమక్షంలో బుధవారం హస్తం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పద్మవతి మాట్లాడుతూ..... బడుగు బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్‌తోనే న్యాయం జరుగుతుందని నమ్మి పార్టీలో చేరుతున్నారని కష్టపడ్డవారికి ఎల్లప్పుడు సముచిత స్థానం పార్టీలో కల్పిస్తామని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు బూతుకూరి వెంకట్‌రెడ్డి, సర్పంచ్ అనసూర్యమ్మ, జడ్పీటిసి కవిత, మండల కార్యదర్శి సుధీర్, సర్పంచ్‌లు నాగలక్ష్మీ, ప్రభాకర్‌రెడ్డి, నాయకులు రమేష్‌బాబు, శ్రీను, సుందర్‌రావు, పార్టీలో చేరిన వారిలో నవిన్, వంశీ, గోపి, వెంకటేశ్వర్రావు, హరిష్, తదితరులు పాల్గోన్నారు.

ఫోట
11–
ఆహ్వ

# బీఆర్ఎస్, బీజేపీలను ఓడించండి

– సీపీఎం మండల కార్యదర్శి

పోషనబోయిన హుస్సేన్




**పాలకీడు,నవంబర్8,మనంన్యూస్:** కే ంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్కు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని సీపీఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ అన్నారు. పాలకీడు మండల కేంద్రంలో ముశం నరిసింహా అధ్యక్షతన సీపీంఎ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఈనెల 10న తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం వారసత్వాన్ని అందుకుని పేదల పక్షాన బహుజనుల పక్షాన మహిళల పక్షాన రాష్ట్ర వ్యాప్తంగా పోరాడుతున్న సీపీఎం పార్టీ హుజూర్నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మీ నామినేషన్ వేస్తున్నారని, కావున సీపీఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 2018ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయన్నారు. ఈ ఎన్నికల్లో ఓటుహక్కు ద్వారా ప్రజలను మోసగించిన బీజేపీ, బీఆర్ఎస్లను ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్, సీపీఎం మండల నాయకులు దిద్దకుంట్ల పురుషోత్తంరెడ్డి, ఏసురత్నం, వీరభద్రం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో బెల్టు దుఖాణాలపై దాడులు

– 18కేసులు నమోదు, 1బైక్లు స్వాధీనం



**హుజూర్నగర్,నవంబర్8,మనంన్యూస్:** నియోజకవర్గ పరిధిలోని హుజూర్నగర్ ఎక్సైజ్ సిబ్బంది, సూర్యపేట డీటీఎఫ్, నల్గొండ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం పలు బెల్టు దుఖాణాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 45బీర్లు, 182లీక్కర్ బాటిల్స్ స్వాధీనం చేసుకుని, 18గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి, 1బైక్లను స్వాధీనం చేసుకున్నారు. మఠంపల్లి మండలం చౌటపల్లికి చె ందిన కాసాని అరవింద్ మోటర్ సైకిళ్పై తరలిస్తున్న 10లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నామన్నారు. అదేవిధంగా కప్పలకుంట కు చెందిన లావురి వెంకటేశ్వర్లు, రామాపురంకు చెందిన గూడె రవి, మఠంపల్లికి చెందిన బీరెల్లి అంజిరెడ్డి, హుజూర్నగర్కు చెందిన సింగీతం వెంకట్రామిరెడ్డి, మట్టపల్లికి చెందిన దేగల అశోక్, జాన్పహాడ్కు చెందిన నాగేశ్వర్రావుల పై కేసులు నమోదు చేయడం జరిగింది. లాలితండాకు చెందిన బాణోత్ రమేష్, కృష్ణ పొలం 1000 లీటర్ల బెల్లంవాష్ను ధ్వసం చేసి కేసు నమోదు చేసిన్నట్లు ఎక్సైజ్ సీఐ నాగార్జున్రెడ్డి తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐలు వెంకన్న, జగన్మోహన్రెడ్డి, దివ్య, సిబ్బంది నాగరాజు, ధనుంజయ్, నరేష్, నాగమణి, ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది, డీటీఎఫ్ సిబ్బంది ఉన్నారు.

# విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

26

నాంపల్లి నాంపల్లి మండలంలో మద్యం దుకాణాలు సిండికేట్గాగా మారి బెల్టుషాపులకు విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తుండడంతో హోటళ్లు, కిరాణషాపులు బెల్టు షాపులుగా తయారవుతున్నాయి. మద్యం షాపు షాపు టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు లాభార్జనే ధ్యేయంగా గ్రామీణ ప్రాంతాల వారికి విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్నారు. సంబంధిత ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో ఉండి పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.

**గ్రామాలలో గల్లీకి ఒక మద్యం దుకాణం**

నాంపల్లి మండలంలో మద్యం దుకాణాలు పల్లెల్లో గల్లీకొకటి వెలుస్తున్నాయి. మద్యం విక్రేతలు విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేస్తున్నారు. దీంతో ఉదయం నుంచి మొదలుకొని రాత్రి వరకు మద్యం అమ్మకాలు జోరుగా సాగుతుండడంతో బెల్టుషాపులతో మద్యం ఏరులై పారుతోంది. బెల్టుషాపులు లేవని అధికారులు చెబుతున్నా అవి పేపర్లకే పరిమితమవుతున్నాయి. మద్యం ఎమ్మార్పీ ధరలకే విక్రయించేలా, కల్తీ మద్యాన్ని అరికట్టేలా చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు



పట్టించుకోకపోవడంతో బెల్టుషాపు నిర్వాహకులకు హద్దు లేకుండా పోతుంది. దీంతో వారి వ్యాపారం మూడు క్వాటర్లు, ఆరు బీర్లుగా కొనసాగుతోంది. మండంలో దాదాపుగా అన్ని గ్రామాల్లో రెండు నుంచి నాలుగు ఐదు బెల్టు షాపులు నిర్వహణ కొనసాగుతుందంటే ఎక్సైజ్ అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్టుషాపుల తెల్లవారుజాము నుండి రాత్రి 12:00గంటలు వరకు అందుబాటులో ఉండడంతో కూలీ పనులు చేసుకొనే కూలీలు పనులకు సైతం పోకుండా నిత్యం గ్రామాల్లో మద్యం మత్తులో ఉంటున్నారు. మద్యానికి బానిసైన కొందరు వ్యక్తులు అనారోగ్యం పాలవడంతో పాటు కొన్ని కుటుంబాలు అప్పుల కోరల్లో కొరుక్కుపోతున్న ఘటనలు చాలానే ఉన్నాయి నాంపల్లి మద్యం షాపుల నుండి కొనుగోలు చేసి మద్యం గ్రామాలకు తీసుకువెళ్లి ఎమ్మార్పీ రేటు కంటే రూ.20 నుండి 50 రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తున్నారని. ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి

**మద్యం షాపులపై చర్యలు ఏవి**

మండలంలో నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు మద్యం విక్రయిస్తున్న ఎక్సైజ్ అధికారులు మాత్రం చూసి చూడనట్లు తమకేమీ తెలియదు అన్నట్టుగా వివరిస్తుండడంతో పాటు మద్యం దుకాణాలపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు ఏదో దిగదుడుపు చర్య లాగా అప్పుడప్పుడు మద్యం దుకాణ యజమానుల మాట వినని బెల్ట్ షాపులపై నామమాత్రపు చర్యలు తీసుకుంటూ మద్యం దుకాణదారులకు ఎక్సైజ్ అధికారులు అండగా ఉంటూ మద్యం దుకాణాలపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజల్లో పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి

# ఎన్నికల్లో మాలలను అనిచివేసే ప్రయత్నం

**-మాల మహానాడు మర్రిగూడ మండల అధ్యక్షులు నాగిళ్ల మారయ్య**



**మర్రిగూడ,(నవంబర్ 08)మనం న్యూస్ :** మాల మహానాడు మర్రిగూడ మండల అధ్యక్షుడు నాగిళ్ల మారయ్య మర్రిగూడలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాల సోదరులు, విద్యావంతులు, మేధావులు, వివిధ హోదాలో పనిచేసినటువంటి సోదరులారా ఆలోచన చేయండి. మన ముందు భవిష్యత్తులో పెద్ద ఉప్పెన ఉంది. ఎన్నికలవేళ మాలలను అనిచివేసే ప్రయత్నం జరుగుతుంది. మాలలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాలలకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం, వర్గీకరణ అంశం మళ్ళీ తెరపైకి తెచ్చి ప్రభుత్వాలు గద్దె ఎక్కుదామని ప్రయత్నిస్తున్నాయని తెలిపారు. బిజెపి ప్రభుత్వం మరోసారి కేంద్రంలో అధికారాన్ని చేపట్టాలని తహతహలాడుతున్నారు. జరిగే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రభుత్వాలకు మాలలు తగిన బుద్ధి చెప్పాలని కోరుతున్నాను. వర్గీకరణ జరుగితే మన బ్రతుకులు కుడితిలో పడ్డ ఎలుక మాదిరిగా మారుతాయని తెలిపారు. ఇటీవల జరిగిన ఒక సభలో హరీష్ రావు మాట్లాడుతూ ఒక వర్గానికి మద్దతిస్తూ మరొక వర్గాన్ని పాతాళానికి తొక్కే ప్రయత్నం చేస్తూ మాట్లాడుతున్నారని అన్నారు.ప్రభుత్వాలు నడవడానికి మాల ముఖ్య సలహాదారులు కావాలి కానీ, మాకు నాయకత్వం వహించే హక్కు లేదు, ఎందుకంటే మేము సలహాలు ఇస్తే మీరు రాజమేలుతారు కదా, ఈ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలంటే ధర్మం వైపు ఓటు అనే వజ్రాయుధాన్ని ఉపయోగించి ఆ మహనీయుడు కలలు కన్నా స్వరాజ్యం రావాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెన్నమల వెంకట్, నాగిల్ల ప్రసాద్ ఈద అభి,సందేశ్ వంపు చరణ్ మహేశ్వరం శివరాజ్ కోరే అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**– కిసాన్ సెల్ జిల్లాఅధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి**

**వేములపల్లి నవంబర్ 8(మనం న్యూస్):** అకాల వర్షానికి పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో రైతు బొంగర్ల ఎల్లయ్య సాగుచేసిన వరి పంట పొలం వర్షానికి నేలవాలిన పంట పొలాన్ని పరిశీలించి మాట్లాడారు. రైతులు ఆరు గాలాలు కష్టించి పండించిన పంట తీరా చేతికొచ్చే సమయానికి ధాన్యం తడిచిపోయిందని ప్రభుత్వము రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేసి ఆదుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారుల చేత పంట నష్టాన్ని అంచనా వేయించి ఆ నివేదికను ప్రభుత్వానికి పంపించినష్ట పరిహారం అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట టిపిసిసి మెంబర్ చిరుమరి కృష్ణయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మాలికాంతారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పల సైదులు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, బొంగర్ల వినోద్,గిరి, నాగేష్ పాల్గొన్నారు.

# ఘనంగా రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**నాంపల్లి నవంబర్ 8(మనం న్యూస్):** మండలంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఈరోజు రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు కార్యకర్తలు మాట్లా డుతూ మునుగోడులో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం అని అందులో వెనుకడుగు వేయడం జరగదని రేవంత్ రెడ్డి అభిమానులు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మండల పార్టీ అధ్యక్షులు కొమ్ము బిక్షం పూల వెంకటయ్య నాంపల్లి సంజీవ గంజి సంజీవ మల్లయ్య గడ్డం శ్రీను వెంకటయ్య దామెర సర్పంచ్ యాదగిరి కార్యకర్తలు తరధితులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన బొల్లం మల్లయ్యయాదవ్

**-ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నామినేషన్‌కు కదం తొక్కిన జనం.**





**కోదాడ,నవంబర్ 08 మనం న్యూస్:** బొల్లం నివాసం నుండి ఎన్నికల పరిశీలకులు,ఎమ్మెల్సీ రవీందర్రావు, మాజీ ఇంచార్జ్ శశిధర్ రెడ్డితో పాటు నియోజకవర్గ నాయకులు,అన్ని స్థాయిలో ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,అభిమానులు,కుటుంబ సభ్యులతో కలిసి కోదాడ పట్టణంలోని కోదాడ ఆర్డీవో కార్యాలయానికి వెళ్ళి రిటర్నింగ్ ఆఫీసర్ కు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడుతూ నామినేషన్ తోనే విజయం ఖాయం కోదాడ నియోజకవర్గ ప్రజలే నా కుటుంబం కోదాడ నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన ఏజెండా ప్రజలతోనే ఉంటా... ప్రజలే ఆశీర్వదిస్తారు. ఎన్నికల రాగానే కోటు వేసుకుని సూట్ కేసుల్లో కోట్లతో వస్తారు,అంగట్లో గేదెల మాదిరిగా నాయకుల్ని కొంటారు.వాళ్ళు గెలిచి ప్రజలతో లేరు... ఓడిపోయి ప్రజలతో లేరు పట్టుమని 10 రోజులు కోదాడలో ఉన్న చరిత్ర ఉందా టూరిస్ట్ రాజకీయ నాయకుల మాటలు ప్రజలు నమ్మరు,పేకాట క్లబ్బులు,జూదపు గృహాలు నడిపిన చరిత్ర ఉత్తమ్ ది కల్తీ సారా వ్యాపారం చేసి,ప్రజల జీవితాలతో చెలగాటమాడి,జైలుకు వెళ్లి మరో నాయకుడు మునగాల మండలంలో హత్య రాజకీయాల వెనుక ఉన్నదిఎవరో ప్రజలకు తెలుసు కుల రాజకీయాలతో రాజకీయ లబ్ధి పొందాలని ఉత్తం యత్నాలు ఎవరికైనా ప్రజలే తగిన సమాధానం చెబుతారు.ఓటమి భయంతో ఇళ్లకు వెళ్లి కండువాలు కప్పుతున్నారు.ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తెలంగాణ రాష్ట్రంలో అలాగే కోదాడ నియోజకవర్గంలో అభివృద్ధి,సంక్షేమం ఇలాగే కొనసాగాలంటే మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావాలి,బొల్లం మల్లన్న నే ఎమ్మెల్యే కావాలి అని మాజి ఇన్చార్జి శశిధర్ రెడ్డి అన్నారు.రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుందన్నారు. అభివృద్ధి తమ విజయానికి రహస్యం అన్నారు. ప్రజలు అభివృద్ధిని ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఇన్చార్జిలు గ్రామ శాఖ సర్పంచులు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోటాపోటీగా ప్రచారాలు నిర్వహిస్తున్న ఇరు పార్టీల శ్రేణులు





**గుండాల, నవంబర్, 8, మనం న్యూస్:** గుండాల, మండలంలోని గ్రామాలలో బుధవారం రోజున బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇరువురు పోటాపోటీగా ప్రచారాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్యను గెలిపించుకొనీ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ప్రజలకు ఉపయోగపడే ఆరు గ్యారెంటీలను అమలు పరుస్తుందని తెలిపారు బి ఆర్ ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే గొంగిడి సున్నితను మరోసారి గెలిపించుకొని మరింత అభివృద్ధి పరుచుకోవాలని ఆ పార్టీ నాయకులు ప్రజలను కోరారు.

## భారతీయ జనతా పార్టీలో 20 కుటుంబాలు చేరిక



**త్రిపురారం నవంబర్ 8 మనం న్యూస్:** ఈరోజు ఇందిరమ్మ కాలనీ కి చెందిన లికిలారి శ్రీనులిఆధ్వర్యంలో లినల్గొండ జిల్లా అధ్యక్షులులికంకణాల శ్రీధర్ రెడ్డిలి వివిధ పార్టీల నుండి వచ్చిన 20 కుటుంబాలను బిజెపి పార్టీ లోకి చేర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రిపురారం మండల అధ్యక్షులు జోన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మేదరి సైదులు,ధనావత్ గోవింద నాయక్,దామర సంతోష్, జిల్లా సీనియర్ నాయకులు కీలారి సైదులు, సామర్థ్యపు నరసింహ, లోకేష్, మండల నాయకులు మేకల రామకృష్ణ, గండికోట గోపి,లచ్చు నాయక్,నాగేష్, లింగయ్య యాదవ్ ,వసంత్ పాల్గొనడం జరిగింది.

# బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శేపూరి రవీందర్

**- బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కేటీఆర్**
**-ఆయనతో పాటుగా పార్టీ మారిన బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లపు బుద్ధుడు**



**చిట్యాల, నవంబర్ 08(మనం న్యూస్ ):** మంత్రి జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, నలగొండ జిల్లా జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, గీత కార్మిక స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మంత్రి కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, చిట్యాల మాజీ జెడ్పీటిసి, 1వ వార్డు కౌన్సిలర్ శేపూరి రవీందర్. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు పల్లపు బుద్ధుడు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు, చెరుకు లింగస్వామి గౌడ్ నకిరేకల్ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్, వార్డు సభ్యులు చేపూరి రాజు, వార్డు సభ్యులు సీనియర్ నాయకులు గోపగాని నరసింహ, మేడి రవీందర్, బరిసెట్టి సత్యనారాయణ, పబ్బు లింగస్వామి పోకల రాములు ఇమ్మడి విజయ్ పాకాల దినేష్, పొలిమేర రామ్ కుమార్, రావుల వెంకన్న, ఆగు సైదులు, శివరాత్రి కొండల్, గంజి తులసీదాస్, నరసింహ, సైదులు, మాస నరేష్, మాస వేణు, శివకుమార్, మాస కృష్ణ, మాస శేఖర్, పిల్లి రవి, ఏరుకొండ సాయి, పవన్, మహేష్, నాగరాజు, రవి, నవీన్, తదితరులు బి ఆర్ ఎస్ పార్టీలోకి పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో చేరినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నల్గొండ జిల్లా గ్రంధాల చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, చకిలం అనిల్ కుమార్, చాడ కిషన్ రెడ్డి, చిట్యాల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, సీనియర్ నాయకులు గోధుమ గడ్డ జలంధర్ రెడ్డి, కర్నాటి ఉప్పల్ రెడ్డి, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, బైకాని నాగరాజు, రూపని దుర్గయ్య మహంకాల మచ్చ గిరి కూరాకుల విజయ్, దగ్గుల సైదులు, బోలుగురు సైదులు,సీనియర్ నాయకులు జన్నపాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల మున్సిపాలిటీ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**చిట్యాల, నవంబర్ 08(మనం న్యూస్ ):** చిట్యాల మున్సిపాలిటీలో 9వ వార్డ్ కి చెందిన వడ్డెర సంఘం నాయకులు సుమారుగా 100 మంది నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్న సమక్షంలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబరు పల్లపు వెంకటయ్య, వడ్డెర సంఘం అధ్యక్షుడు పీట్ల దుర్గయ్య, మండల అధ్యక్షుడు గుంజ కృష్ణ, గుంజ నరసింహ, నాయకులు పల్లపు చందు, నరసింహ, పీట్ల ముత్యాలు, గుంజా అశోక్, గుంజ రాకేష్, అలకుంట్ల మోహన్ రావు, పల్లె అశోక్, ఫీట్ల నరేందర్, గుంజ విగ్నేష్, మంజుల మల్లయ్య, గొలుసుల నర్సింగరావు, యాదగిరి, శంకరయ్య. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, కౌన్సిలర్లు రెముడాల లింగస్వామి, కోనేటి కృష్ణ, ఏనుగు అంజిరెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు ఎద్దులపూరి కృష్ణ, ఏర్పుల పరమేష్,దేశపాక రాజేష్ కుక్కల మోహన్, కొసనం అశోక్, ఎస్కె షరీఫ్, ఏర్పుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డిని సన్మానించిన మాజీ సర్పంచ్ వంగూరి ఏసుపాదం, కాంగ్రెస్ యూత్ నాయకులు



**కోదాడ,నవంబర్ 08 మనం న్యూస్:** రాబోయే ఎన్నికలలో తమ్మర బండపాలెం పరిధిలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ చూస్తామని కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ మరియు కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు అన్నారు.బుధవారం తమ్మరలో గల సీతారామ ఫంక్షన్ హాల్ లో టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి,మాజీ ఎమ్మెల్యే చందర్ రావులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తమ్మర కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ వంగూరి ఏసుపాదం ఆధ్వర్యంలో యూత్ నాయకులు ఎంపి ఉత్తమ్ దంపతులను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామినేని ప్రమీల రమేష్ మరియు సామినేని నరేష్ ఆధ్వర్యంలో తమ్మర బండపాలెంలో రాబోయే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ తీసుకొస్తామని వారు అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి గెలుపుకు భారీ ఎత్తున కృషి చేసి ఎక్కువ ఓట్లు పడే విధంగా ప్రతి ఒక్కరికి తెలియజేస్తామని అన్నారు. మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రతి ఒక్క కార్యకర్తకు తెలియజేస్తామని వారన్నారు.ఈ కార్యక్రమంలో మాతంగి అశోక్ కుమార్, పెదపంగు పాపారావు, రాజారావు, వంగూరి గోపి,చిలకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో 46 కుటుంబాలు చేరిక



**త్రిపురారం నవంబర్ 8 మనం న్యూస్:** నాగార్జున సాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం రాజేంద్రనగర్ గ్రామ పంచాయితీ బుడ్డితండా కు చెందిన నాయకులు, కార్యకర్తల 46 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి లినాగార్జున సాగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గౌరవ శ్రీ జయవీర్ కుందూరులి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఎంపీపీ సలహాదారుడు అనుముల శ్రీనివాసరెడ్డి, జడ్పిటిసి భారతి భాస్కర్ నాయక్,మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, బిట్టు రవి,నర్సిరెడ్డి, అనంత రెడ్డి, దన్ సింగ్ నాయక్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై..బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**మాడుగులపల్లి నవంబర్ 8 (మనం ప్రతినిధి)**మాడుగుల పల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ వార్డ్ మెంబర్ వద్ది రామకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 కుటుంబాలు కంచర్ల కృష్ణారెడ్డి సమక్షంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా కంచర్ల కృష్ణారెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ, నల్గొండ అభివృద్ధిని చూసి కేసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ లో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ లో చేరుతుండడం చూస్తుంటే కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై ఈ నియోజకవర్గ ప్రజలకు ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, మాడుగులపల్లి మాజీ ఎంపీటీసీ కందిమల్ల నరేందర్ రెడ్డి, వెన్న శ్రవణ్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లెంల ఏడుకొండలు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దర్శనం రాంబాబు, అప్పల మధు, దర్శనం సైదులు, జూకూరి సాల్మన్ ,శంకర్ ,అలుగుబెల్లి మాధవరెడ్డి, నేలపట్ల లక్ష్మయ్య పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ నియోజకవర్గానికి ఐదు నామినేషన్ దాఖలు



**మనం, నిడమనూరు :** నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులుగా బుధవారం ఐదుగురు అభ్యర్థులు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జె శ్రీనివాస్ తెలిపారు, సిలిముల గోపి స్వతంత్ర అభ్యర్థి, గువ్వల సుబ్రహ్మణ్యం స్వతంత్ర అభ్యర్థి, చిట్టి మల్ల సైదులు స్వతంత్ర అభ్యర్థి, మనసు అనిత ఇండిపెండెంట్‌గా కామర్ల జనార్ధన దాఖలు చేశారు

## కమ్యూనిస్టులను గెలిపించాలి:బొంతల చంద్రారెడ్డి



**చిట్యాల, నవంబర్ 08(మనం న్యూస్):** నిరంతరం ప్రజల కోసం పని చేసే కమ్యూనిస్టు నాయకులు అసెంబ్లీ లో ఉండే విధంగా ఓట్లు వేసి గెలిపించాలని సిపిఎం సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. చిట్యాలలో బుధవారం జరిగిన సిపిఎం మండల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతులకు సకాలంలో రుణమాఫీ చేసి వారిని ఆదుకోవడంలో, రైతులకు ఉచితంగా ఎరువులు అందిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయడంలో కెసీఆర్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. పదవుల కోసం పార్టీ లు మార్చే అవకాశ వాద అభ్యర్థుల విషయంలో ఆలోచించి ఓటు వేయాలని ప్రజలకు సూచించారు. సిపియం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ మాట్లాడుతూ ఈ నెల పదో తేదీన నకిరేకల్ సిపిఎం అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు నామినేషన్ వేసే కార్యక్రమానికి భారీ సంఖ్యలో పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, అభిమానులు, వివిధ రంగాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, జిట్ట సరోజ, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, నాయకులు శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహా, లడే రాములు, గుడిసె లక్ష్మినారాయణ, కత్తుల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీతోనే బహుజనుల అభివృద్ధి సాధ్యం

**-బహుజనులంతా ఏకమై రాజాధికారం సాధించుకోవాలి**

**-బీఎస్పీ నల్లగొండ నియోజకవర్గం అభ్యర్థిగా కోమటి రెడ్డి సాయి తేజ రెడ్డి**

**-ఈనెల 10న నామినేషన్ దాఖలు**



**నల్గొండ- నవంబర్ 8 (మనం ప్రతినిధి)**
నల్లగొండ నియోజక వర్గం బిఎస్పి పార్టీ అభ్యర్థిగా పట్టణానికి చెందిన డాక్టర్ కోమటిరెడ్డి సాయితేజరెడ్డిని బీఎస్పీ రాష్ట్ర కన్వీనర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. బుధవారం స్థానిక బీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో కోమటిరెడ్డి సాయితేజరెడ్డి మాట్లాడుతూ, నల్గొండ నియోజకవర్గం అభ్యర్థిగా తనను ప్రవీణ్ కుమార్ ప్రకటించి బీఫామ్ అందజేశారని ,తాను ఈనెల 10వ తేదీన నామినేషన్లను దాఖలు చేస్తున్నట్లు తెలిపారు .నల్గొండ నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని గెలిచిన ఎమ్మెల్యేలు కూడా నల్లగొండను పట్టించుకోకుండా మళ్ళీ ఓట్లు అడుగుతూ గ్యారంటీలు ప్యాకేజీలు అంటూ రోడ్లు మోరీలు అభివృద్ధి చేస్తామంటూ ఓట్లు అడుగుతున్నారని, కానీ యువత గురించి వారి ఉపాధి ఉద్యోగ అవకాశాల గురించి మాట్లాడకుండా అన్ని ఉచితంగా ఇస్తామని ప్రజలను సోమరిపోతులుగా చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. తనను గెలిపిస్తే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి పాడుపడతామని, తెలిపారు. బహుజనులు అంటే కులానికి మతానికి సంబంధం లేదని పేదరికంలో ఉండి కిందిస్థాయిలో పనిచేసిన వారంతా బహుజనలే అన్నారు .నియోజకవర్గ ప్రజల అవస్థలు ఇబ్బందులు చూసి ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని కడుపు మండి రగిలిపోయి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి వచ్చాను అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆదేశాలను పాటిస్తూ తాను అభివృద్ధికి పాటుపడతానన్నారు. నియోజకవర్గ ప్రజలు తనను ఆదరించాలని యువతకు అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపెడతారని ఒక్కసారి తనకు అవకాశం ఇచ్చి చూడాలని కోరారు. ప్రధాన పార్టీలకు దీటుగా ప్రచారం నిర్వహిస్తామని బిఎస్పి అంటే ఏంటో చూపెడతామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి నర్రా నిర్మల .చాంద్ పాషా ,పెరిక అభిలాష్, వినోద్ చారి ,బొజ్జ నరసింహ, కొండ నరేందర్, పీరపాక లింగస్వామి, నవీన్ సైదులు రహీం మండోదరి .చింత శివరామకృష్ణ ఒంటపాక యాదగిరి .భాను .అభినవ్. సాయికుమార్. దున్న లింగస్వామి. పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలి: మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్

**చింతపల్లి నవంబర్ 8 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ కీ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలందరూ సంపూర్ణ మద్దతు ప్రకటించి దేవరకొండ ఖీల్లపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయుటకు అందరు కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్ అన్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం జరుగుతుందన్నారు.



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అధినేత్రి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు చేస్తే... నమ్మించి కేసీఆర్ అధికారం అడ్డుపెట్టుకొని మోసం చేయడం సరికాదన్నారు. ఎన్నికల్లో ప్రజలందరూ హస్తం గుర్తుకే ఓటు వేసి 50 వేల అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కొండూరు పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంతం సంజీవరెడ్డి, వైస్ ఎంపీపీ యాచారం యాదయ్య గౌడ్, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, కాయితి జితేందర్ రెడ్డి, గడ్డం పురుషోత్తం రెడ్డి, ఎరుకల వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీపీ రవి నాయక్, జడ్పిటిసి సభ్యులు హరిలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మునుకుంట్ల శేఖర్ గౌడ్, కొప్పుల జంగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్‌తోనే సగం విజయం డిసైడ్ చేయాలి..!

**-నియోజకవర్గ అభివృద్ధికి బీఆర్ఎస్ అభ్యర్థి భాస్కర్ రావును గెలిపించాలి..!**

**-బీఆర్ఎస్ టౌన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ ఎర్రమల్ల దినేష్**



**మిర్యాలగూడ నవంబర్ 08 (మనం న్యూస్) :** మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అభివృద్ధి కి కేరాఫ్ గా మార్చిన బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఈ నెల 9న ఉదయం 10 గంటలకు నామినేషన్ వేయనున్నారని, ఈ నామినేషన్ ప్రక్రియకు పట్టణ యువత పెద్ద ఎత్తున తరలిరావాలని మిర్యాలగూడ బీఆర్ఎస్ టౌన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ ఎర్రమల్ల దినేష్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లాడారు. పట్టణంలోని అమరవీరుల స్థూపం నుంచి ఉదయం 10 గంటలకు భారీ ఎన్ఎస్పీ క్యాంప్, రాజీవ్ చౌక్ మీదుగా నామినేషన్ ప్రక్రియకు భారీ ర్యాలీగా బయలుదేరనున్నట్లు చెప్పారు. ఈ నామినేషన్ ప్రక్రియతోనే గులాబీ పార్టీ అభ్యర్థి సగం విజయం డిసైడ్ చేయాలని కోరారు. ఏ ఆపద, అక్కర వచ్చిన యువనేత నల్లమోతు సిద్ధార్థ, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు సామాన్య ప్రజల నుంచి పార్టీ శ్రేణులకు అండగా నిలుస్తున్నారని మరోవైపు నియోజకవర్గానికి వేలకోట్ల నిధులు తెచ్చి డెవలప్ చేస్తున్న సంగతి తెలిసిందేనన్నారు. నియోజకవర్గంలోని ప్రధాన రహదారులతో పాటు గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలు జరిగాయన్నారు. అభివృద్ధిని కొనసాగించేందుకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భాస్కరరావు కు ఓట్లేసి గెలిపించాలని కోరారు. నామినేషన్ ర్యాలీకి ఇన్ టైమ్ లో హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో పెదమాం జీవన్, తులసి, పవన్, మహేష్, కుమార్, వెంకటేష్ తదితరులున్నారు.

## స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన కొంగరి మల్లయ్య

**మనం మోత్కూర్:** తుంగతుర్తి అసెంబ్లీ స్థానానికి బుధవారం మోత్కూర్ పరిధిలోని రాజన్న గూడెం కు చెందిన కొంగరి మల్లయ్య స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ పి వెంకటరెడ్డి రెడ్డి, తదితరులు ఉన్నారు.



## రెండు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న దోబీ ఘాట్ నిర్మాణ పనులను పరిశీలన

**మనం మోత్కూర్ :** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో రెండు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ధోబి గా నిర్మాణ పనులను బుధవారం పబ్లిక్ హెల్త్ డి ఈ ఈ మనోహర్ పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు నెలల్లో దోబీ ఘాట్ నిర్మాణ పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులునాణ్యత ప్రమాణాలతో పాటువేగంగా కొనసాగుతున్నాయని అన్నారు 45 లక్షలతో దోబీ ఘాట్ మిషిన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు ఆయనతోపాటు పబ్లిక్ హెల్త్ ఏఈ సురేష్ కుమార్, కాంట్రాక్టర్ సుగుణాకర్ రెడ్డి ఉన్నారు.

# చిట్యాల మండలంలో ఉవ్వెత్తున సాగుతున్న బీఎస్పీ ప్రచారం

**- మేడి ప్రియదర్శిని విద్యావంతురాలు.**

**-మేడి ప్రియదర్శిని కే మా ఓటు అంటున్న చిట్యాల మండల ప్రజలు**



**చిట్యాల, నవంబర్ 08(మనం న్యూస్ ):** నకిరేకల్ నియోజకవర్గంలో బీఎస్పీ పార్టీ ప్రచార కార్యక్రమంలో భాగంగా చిట్యాల మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలు బీఎస్పీ అభ్యర్థి మేడి ప్రియదర్శిని ని సాదరంగా ఆహ్వానిస్తున్నారు. చిట్యాల మండలానికి గత ప్రభుత్వాలు చేసినటువంటి మోసాలను ప్రజలు ఆమె కు చెప్పడం జరిగింది. ఎస్సీ,ఎస్టీ బీసీ మైనార్టీల బతుకులు మారాలంటే బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకే ఓటేస్తామని ఆయా గ్రామాల ప్రజలు హామీ ఇవ్వడం జరిగింది. ప్రచారంలో బాగంగా ప్రజలనుద్దేశించి మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందాలంటే, చిట్యాల మండలంలోని గ్రామాలు అభివృద్ధి జరగాలంటే మండలానికి కార్పొరేట్ స్థాయి పాఠశాల రావాలంటే మరియు అత్యాధునికమైన వైద్య సౌకర్యాలు కలిగిన హాస్పిటల్ రావాలంటే బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.ప్రజలు గత పాలన మీద ప్రజలు విసుగు చెంది బీసీ,ఎస్టీ,ఎస్సీ మైనార్టీ పేదలంతా ప్రత్యామ్నాయ పార్టీగా బిఎస్పికి వైపు చిట్యాల మండలంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్,నియోజకవర్గ చేరికల కమిటీ కన్వీనర్ మునుగోటి సత్తయ్య,మండల అధ్యక్షులు జోగు శేఖర్,యోగి, కృష్ణ, మల్లేష్, మహేష్ బిఎస్పి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ మూడోసారి గెలుపొందడం ఖాయం:ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**చింతపల్లి నవంబర్ 8 (మనం న్యూస్):** ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంటూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ ఎన్నికల్లో మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని కుర్మేడ్ గ్రామం సాగర్ హైవేపై టిఆర్ఎస్ నూతన కార్యాలయాన్ని బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో కేతావత్ బిలియా నాయక్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ గోపిడి కృష్ణారెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అండేకర్ అశోక్, మాజీ సర్పంచ్ నాదిరి రమేష్, నాయకులు అండేకార్ వెంకటేష్, ముద్దం జోగయ్య గౌడ్ కృష్ణయ్య గౌడ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు



**నాగార్జునసాగర్ నవంబర్8 మనం న్యూస్:** నాగార్జునసాగర్ లోబిఆర్ ఎస్‌కు భారీ ఎదురు దెబ్బ తగిలింది. నందికొండ మున్సిపాలిటీకి చెందిన ఆరవ వార్డు కౌన్సిలర్ ఆదాసు నాగరాణి విక్రమ్, అదేవిధంగా తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, గతంలో టిఆర్ఎస్ తరఫున పదవ వార్డు నుంచి పోటీ చేసి పరాజయం చెందిన బండారు శ్రీనివాస్ వీరందరూ టిఆర్ఎస్ కు రాజీనామా చేసి బుధవారం కాంగ్రెస్ పార్టీ పదవ వార్డు కౌన్సిలర్ మోహన్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, నాగార్జునసాగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జై వీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీనితో సాగర్లో టిఆర్ఎస్ కు గట్టి ఎదురు దెబ్బ తగిలినట్లు అయింది. ఈ సందర్భంగా జనా రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది మేమే తెచ్చింది మేమే అని తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని అందుకు తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో , కాంగ్రెస్ నాయకులు జంగయ్య, ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ అన్నపూర్ణ. తొమ్మిదో వార్డు బిఆర్ఎస్ యువజన నాయకుడు దేవర్ల సేల్వేశ్వరరావుపాల్గొన్నారు.

# నామినేషన్ వేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాలునాయక్




**చింతపల్లి నవంబర్ 8 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నేనావత్ బాలునాయక్ బుధవారం దేవరకొండ ఆర్డిఓ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కుటుంబ పరిపాలనకు త్వరలో స్వస్తి పలకాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఆయన వెంట కొండ మల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పున్న వెంకటేశ్వర్లు, యూనిస్ ఖాన్ పాల్గొన్నారు.

# మోత్కూర్ పెట్రోల్ బంకుల పై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్‌కు వినతి



**మనం మోత్కూర్:** మోత్కూర్ పెట్రోల్ బంకులపై చర్యలు తీసుకోవాలని బుధవారం డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం అధ్యక్షులు గుమ్మడవెల్లి పరుశురాములు తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు త్రాగునీటి సదుపాయం లేదని, మూత్రశాలలు మరుగుదొడ్లు లేవని, అగ్నిమాపక పరికరాలు లేవని, రాత్రి వేళల్లో ఎమర్జెన్సీ ఏదైనా ఉంటే బంకు తీయడం లేదని బంకుల యజమానులు ఇష్టానుసారంగా బంకులు నడుపుతున్నారని వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే బంకు యజమానులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు ఈ కార్యక్రమంలో కేసగళ్ల రాజు, కోశాధికారి గుగ్గిళ్ళ కృష్ణ, చెడిపల్లి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

# మూడోసారి గాదరి కిషోర్ కుమార్‌ని గెలిపించాలి



**మనం మోత్కూర్:** మూడోసారి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ను గెలిపించాలని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి అన్నారు ఈ సందర్భంగా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ఐదవ బూత్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ మేనిఫెస్టోను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు ఈ కార్యక్రమంలో12వ వార్డు కౌన్సిలర్ కూరెళ్ల కుమార స్వామి, వారితో పాటు 12వ వార్డు అధ్యక్షులు కూరెళ్ల సైదులు,పల్లె బిక్షం, సూదగాని వెంకన్న,మోత్కూర్ మున్సిపల్ యూత్ ఉపాధ్యక్షులు చుక్క అశోక్, మోత్కూర్ మున్సిపాలిటీ సెల్ ప్రధాన కార్యదర్శి కూరెళ్ల రమేష్,బీఆర్ఎస్ యువజన నాయకులు బాలెంల మధుకుమార్, కూరెళ్ల వెంకటేష్, కూరెళ్ల సురేష్, రాంపాక లక్ష్మణ్(చిన్న),భీమవరం వంశీ పాల్గొనడం జరిగింది.

# ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**చింతపల్లి నవంబర్ 8 (మనం న్యూస్):** టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీ లోని వెంకటేశ్వర నగర్ (మాల్) లో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కోసి మిఠాయి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల గోవర్ధన్, రాష్ట్ర నాయకులు ఊరే లక్ష్మణ్, గ్రామ శాఖ అధ్యక్షుడు మహమ్మద్ ఖలీల్, మాజీ జెడ్పిటిసి హరిలాల్ నాయక్, మద్దల కృష్ణ గౌడ్, మహమ్మద్ రషీద్, ఇమ్రాన్, రహీమ్, యూత్ అధ్యక్షుడు శివ, మహేష్ గౌడ్, మహమ్మద్ మదరు, బాధపల్లి శ్రీకాంత్ గౌడ్, పాలకూర్ల రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# త్రిపురారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

**త్రిపురారం నవంబర్ 08 మనం న్యూస్:** కేంద్రంలో ఇంటింటికి ప్రచారంలో మార్కెట్ కమిటీ మర్ల చంద్రారెడ్డిలి నాగార్జునసాగర్ బిఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్ కారు గుర్తుకు ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని త్రిపురారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం చేపట్టిన బి ఆర్ ఎస్ నాయకులు నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మార్ల చంద్రారెడ్డి, గ్రామ సర్పంచి అనుముల శ్రీనివాస్ రెడ్డి, రైతు బంధు జిల్లా డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, బైర కృష్ణ,గ్రామ అధ్యక్షుడు జంగిలి శ్రీనివాస్, సైదులు, నాగయ్య, సైదులు గ్రామ నాయకుడు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిపై అనర్హత వేటు



**వేములపల్లి నవంబర్ 8 ( మనం న్యూస్):** వేములపల్లి మండలంశెట్టిపాలెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లా వెంకటయ్యపై అనర్హత వేటు వేసి కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు మండల పార్టీ అధ్యక్షుడు మాలికాంతరెడ్డి పేర్కొన్నారు.బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి, కుందూరు జానారెడ్డి పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసి వాట్సాప్ లలో పోస్ట్ చేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లా వెంకటయ్య ను పార్టీ నుండి తొలగించినట్లు ఉత్తర్వులు జారీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అధిష్టానం మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరిని నియమించిన కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేస్తామని ఇందులో వ్యక్తిగత నిర్ణయాలకు తావులేదని పార్టీ నిర్ణయాల మేరకే అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. మండలంలో ఎవరైనా పార్టీని పార్టీ అధిష్టానంను వక్రీకరించి మాట్లాడితే సహించబోయేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు తంగెళ్ల సత్తిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్ బొంగర్ల గిరి, ఎన్ ఎస్ యు ఐ లీడర్ బొంగర్ల వినోద్, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు భిక్షపతి కుటుంబానికి అండగా నిలిచిన కురుమ సంఘం



**ఆత్మకూరు(ఎం):** ఆత్మకూరు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కడకంచి భిక్షపతి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా ఆత్మకూరు మండల కురుమ సంఘం సభ్యుల సహకారంతో ఆ సంఘం అధ్యక్షులు మజ్జిగ రాంబాబు మరియు ప్రధాన కార్యదర్శి బండ శివాజీ, జిల్లా కురుమ సంఘం నాయకులు కోరే భిక్షపతిల చేతుల మీదుగా రూ. 30,000 బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మజ్జిగ మల్లయ్య, బండ చంద్రయ్య, కోరే బీరయ్య, కసర బోయిన సత్తయ్య, బీరయ్య, కోరే కనకయ్య, కోరే యాదగిరి, కోరే అయ్యాలం, కోరే మల్లయ్య, బీరయ్య, సత్తయ్య, గవ్వల ఐలయ్య, కోరే వెంకన్న, మజ్జిగ కనకయ్య, గవ్వల బాలరాజ్, కోరే శీను, కోరే అశోక్, మల్గా క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు పై ప్రమాణాలు పాటించాలి



**చింతపల్లి నవంబర్ 8 (మనం న్యూస్):** ధాన్యం కొనుగోలు పై సిబ్బంది నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందని దేవరకొండ వ్యవసాయ సహాయ సంచాలకులు రచ్చ శ్రీలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం చింతపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో కొనుగోలు చేసిన కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ మేరకు దస్త్రాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే రైతులందరూ వరి ధాన్యంలో 17% తేమగలిగిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రానికి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.2203 మద్దతు ధర ఇవ్వడం జరుగుతుందని ఆమె సూచించారు. అకాల వర్షాల దృష్ట్యా ఎంతో కష్టపడి పండిస్తున్న ధాన్య నిలువలను తడవకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆమె వెంట తనిఖీ అధికారి ఏ నరసింహ, పీఏసిఎస్ సీఈవో రాజశేఖర్ రెడ్డి, సిబ్బంది వినోదు సాయి చరణ్ అంజయ్య రైతులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెదేపా సంపూర్ణ మద్దతులి దేవరకొండ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య



**చింతపల్లి నవంబర్ 8 (మనం న్యూస్):** ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి తెదేపా సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరుగుతుందని దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ వస్కుల కృష్ణయ్య అన్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు లేకపోవడం వల్ల నూతనంగా వేంకటేశ్వరనగర్ (మాల్) పట్టణానికి చెందిన ఉప్పల రమేష్ ను మండల పార్టీ అధ్యక్షుడిగా బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రెడ్డగొని పెద్దయ్య, దోటి సంతోష్, మండల పార్టీ సహాయ కార్యదర్శి సాలయ్య, పెట్టు గల వెంకటేష్, రావిరాల శ్రీనివాస్, ముత్యాలు, దొటి రాములు, బాలయ్య, పడకంటి చిన్న జంగయ్య, సిద్ధ గొని నరసింహ తదితరులు పాల్గొన్నారు

## గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



**ఆత్మకూరు(ఎం), నవంబర్ 8 (మనం న్యూస్):** ఆత్మకూరు మండల కేంద్రం రామ్ నగర్ కాలనీలో కెసిఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఆలేరు నియోజకవర్గ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బుధవారం ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కోరే వెంకన్న, స్థానిక ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు యాస ఇంద్రారెడ్డి, గడ్డం దశరథ గౌడ్, బిసు ధనలక్ష్మి, ప్రతి కంఠం శంతన్, రాజు, సోలిపురం అరుణ, ఎండి అజీముద్దీన్, నాతిరాజు, తవిటి పద్మ, తవిటి లక్ష్మి, పొన్నగాని జయశ్రీ, జహంగీర్ గౌడ్, తిరుమల్ రెడ్డి, పాశం శేఖర్, ఆశం ప్రభాకర్, ప్రశాంత్, అశోక్, విశాల్, మహేందర్ రెడ్డి, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి మొబైల్‌ను అప్పగించిన ఎస్.ఐ హరిబాబు



**అడవిదేవులపల్లి, నవంబర్ 8, (మనం న్యూస్ ):** నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్ల పాలెం గ్రామానికి చెందిన బాధితుడు యాతం రాంబాబుతన మొబైల్ ను అడవిదేవులపల్లి మండలం గోన్య తండలో పోగొట్టుకున్నాడు.తన మొబైల్ ను వెతికిపెట్టాలని అడవిదేవులపల్లి మండల కేంద్రం లోని స్థానిక పోలిస్టేషన్ లో ఫిర్యాదు చేసినాడు.దింతో పోలీసులు సిఈఐఆర్టై స్ చేసి మొబైల్ ఉన్న ప్రాంతంలోకి వెళ్లి స్వాధీనం చేసుకున్నారు. బుధవారం నాడు అడవిదేవులపల్లిలోని పోలీస్ స్టేషన్ లో బాధితుడు యాతం రాంబాబు కు మొబైల్ ను ఎస్. ఐ హరిబాబు అందజేసినారు.ఈ సందర్బంగా బాధితుడు పోలీస్ సిబ్బంది కి కృతజ్ఞతలు తెలియజేసినారు.

## కాంపోజిట్ సిలిండర్లు పంపిణి



**ఆత్మకూర్(ఎం), నవంబర్ 8 (మనం న్యూస్):** మానిక్య నిలయ ఇండియన్ గ్యాస్ ఆత్మకూరులో నూతన కాంపోజిట్ సిలిండర్లు వినియోగ దారులకు మాజీ జెడ్పీటిసి సభ్యులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు పంపిణీ చేసారు. ఐఓసిఎల్ సేల్స్ ఆఫీసర్ దిలీప్ నాయక్ సూచన మేరకు వినియోగదారులు జెట్ట యాదగిరి, నంగునూరి బ్రహ్మచారి, వంగరి బుచ్చిరాములు కు ఈ నూతన సిలిండర్లు పంపిణి జరిగినవి.ఐఓసిఎల్ కంపెనీ ప్రస్తుత సిలిండర్ల స్థానములో నూతన కాంపోజిట్ సిలిండర్లు ప్రతిపాదించారు. ముందు ముందు ఈ సిలిండర్లే చలామణి అవుతాయని ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్ పి. దుశ్యంత్ రాజు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఎలిమినేటి మురళీకృష్ణ, దివ్య,నాగరాజు పాల్గొన్నారు.

# ఆలేరు ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

- ఆశీర్వదించండి
- అభివృద్ధి చేసి చూపిస్తా
- నేడు నామినేషన్
- ఆలేరులో సభ
- హాజరుకానున్న ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తీన్మార్ మల్లన్న, మోత్కుపల్లి నరసింహులు
- ఆలేరు నియోజకవర్గ అభ్యర్థి బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట నవంబర్ 8 (మనం న్యూస్):** ఆలేరు నియోజకవర్గంలో స్వచ్ఛంద సంస్థల ద్వారా పేద మధ్యతరగతి కుటుంబాలకు సేవ చేయడం జరిగిందని కరోనా సమయంలో సైతం కరోనాకు భయపడక ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని ఆలేరు ప్రజలు ఆశీర్వదిస్తే గత పది సంవత్సరాలుగా జరగని అభివృద్ధిని చేసి చూపిస్తానని ఆలేరు నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం యాదగిరిగుట్టలోని బీర్ల నిలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని ప్రజలు మార్పు కోరుకొంటున్నారని ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని అన్నారు . సోనియా గాంధీ, రాహుల్ గాంధీ రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారెంటీ పథకాలను ప్రకటించడం జరిగిందిని, ఆరు గ్యారెంటీ పథకాలకు ప్రజలు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని మేం కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తామని ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారని అన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలను కాపీ కొట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ పేరు మార్చి అదే పథకాలను మేము ఇస్తామంటూ ప్రజల ముందుకు వస్తున్నారని ఇది ప్రజలు నమ్మడం లేదని అన్నారు. గురువారం ఆలేరులో కాంగ్రెస్ పార్టీ సభ ఉన్నదని ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలని, ఈ సభకు భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి సీనియర్ నాయకులు మోతుపల్లి నరసింహులు, తీన్మార్ మల్లన్న ,మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వస్తున్నారని ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. అలేరు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో నామినే షన్ వేసిన అనంతరం ర్యాలీ ఉంటుందని,అక్కడ నుండి సాయి బాబా ఆలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని, నియోజకవర్గంలోని మున్సిపల్ మండలాల గ్రామాల నుండి ప్రజలు భారీ సంఖ్యలో హాజరై ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## బూత్ కమిటీలే విజయానికి కీలకం..!

- ఎన్నికల బరిలో బీజేపీ గెలుపుకు కృషి..!
- ఆంధ్రప్రదేశ్ సంఘటన మంత్రి మధుకర్



**మిర్యాలగూడ నవంబర్ 08 (మనం న్యూస్):** బూత్ కమిటీలు విజయానికి కీలకమని ఆ కమిటీ బాధ్యులు అందర్నీ సమన్వయం చేస్తూ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ సంఘటన్ మంత్రి మధుకర్ జి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక బృందావన్ గార్డెన్ లో బీజేపీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల బరిలో ఎలా వ్యవహరించాలి, ప్రచారం ఇతర అంశాలపై చర్చించినట్లు చెప్పారు. ఈ నెల 10వ తేదీన బీజేపీ అభ్యర్థి సాధినేని శ్రీనివాసరావు నామినేషన్ వేయనున్నారని చెప్పారు. ఈ సమావేశంలో బీజేపీ నేతలు రతన్ సింగ్ నాయక్, పురుషోత్తం రెడ్డి, సీతారాం రెడ్డి, అశోక్ రెడ్డి, చిలుకూరు శ్యామ్ ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఎస్పి నాయకులు



**కోదాడ,నవంబర్ 08 మనం న్యూస్:** బడుగు బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీలోనే సముచిత స్థానం లభిస్తుందని ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి అన్నారు. నడిగూడెం మండల పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన బిఎస్పీ నాయకులు కార్యకర్తలు బుధవారం కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా ఉత్తమ్ పద్మావతి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అన్ని మతాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని అన్నారు. అనంతరం బీఎస్పీ మండల అధ్యక్షులు నేలమర్రి శ్యామ్ మాట్లాడుతూ యువకులకు నిరుద్యోగులకు వృద్ధులకు అన్ని పథకాలలో సముచిత స్థానం దక్కాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బూతుకూరి వెంకటరెడ్డి,మండల కార్యదర్శి వేపూరి సుధీర్,నడిగూడెం కాంగ్రెస్ నాయకులు బాణాల నాగరాజు,పగడాల ప్రభాకర్,బడేటి వెంకటేశ్వర్లు,దేవబపతిని రమేష్,గడ్డం మల్లేష్,గుజ్జా అంజి,రాము,విజయరామారావు, బిఎస్పీని వీడి కాంగ్రెస్ కండువా కప్పుకున్న వారు నవీన్,వంశీ, నాగరాజు, హరీష్,శ్రీహరి, మందుల వంశీ,నేలమర్రి వంశీ,సతీష్, కోటేశ్వరరావు, హరి,రాకేష్, గణేష్, వీరయ్య, సుందర్రావు, శ్రీను,గోపి,రంజిత్ మరి కొంతమంది జాయిన్ అయినారు.

## బీర్ల ఐలయ్య గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**ఆత్మకూర్(ఎం), నవంబర్ 8 (మనం న్యూస్):** ఆత్మకూరు మండల కేంద్రం లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, జడ్పిటిసి కోడిత్యాల నరేందర్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, శ్రీశైలం సిద్ధులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, సిపిఐ సీనియర్ నాయకులు పాశికంటి లక్ష్మీ నరసయ్య, మారుపాక వెంకటేష్, జక్క దయాకర్ రెడ్డి, ఎల్లంకి మహేష్, గుర్రం రాజమణి, సుల్తాన్ పురుషోత్తం తదితరులు సిపిఐ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పొత్తులో భాగంగా ఆలేరు అసెంబ్లీ అభ్యర్థి సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపుకు కాంగ్రెస్,సిపిఐ గెలుపు లక్ష్యంగా పని చేయాలని అంశాల పైన చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

## మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి



**ఆత్మకూర్(ఎం), నవంబర్ 8 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఈ నెల 11 న తలపెట్టిన ఛలో హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్లో జరిగే మాదిగ, ఉపకులాల విశ్వరూప మహాసభ కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కో ఆర్డినేటర్ నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ విశ్వరూప మహాసభకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వస్తున్నారని పార్టీలకతీతంగా మాదిగ జాతిలో పుట్టిన ప్రతి బిడ్డ ప్రతి ఒక్కరు చివరి వర్గీకరణ సాధన పోరాటంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ విద్యార్థి సమాఖ్య (ఎమ్మెసేఫ్ ) జిల్లా కన్వీనర్ నల్ల బాలరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మేడి శ్రీనివాస్ మాదిగ, వస్తుపుల నరేష్ మాదిగ, మేడి కరుణాకర్ మాదిగ, జన్నపాల శేఖర్ మాదిగ, జర్నలిస్ట్ సంఘం నాయకులు మేడి స్వామి మౌర్య, ఎడ్ల సహదేవ మాదిగ, బుచ్చయ్య మాదిగ, పాపయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ దే అధికారం...

**– భువనగిరిలో శేఖర్ రెడ్డి గెలుపు తథ్యం...**

**– ఎన్నికల ప్రచార సభలలో జిట్టా బాలకృష్ణారెడ్డి**

**వలిగొండ, నవంబర్ 8 (మనం న్యూస్):** రాష్ట్రంలో తిరిగి మూడోసారి కూడా బిఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఆయన ముందుగా వెంకటాపురం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మండలంలోని వేములకొండ గ్రామం నుండి భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపు కోరుతూ తమ ఎన్నికల ప్రచారాన్ని ఈ సందర్భంగా ఆయన ఇంటింటా తిరుగుతూ బి ఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు అయిన సభలలో బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నో సేవలు అందించిన ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డికి మూడోసారి కూడా అవకాశం ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అదేవిధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ముచ్చటగా మూడోసారి బి ఆర్ ఎస్ అధికారంలోకి వస్తుందని ఆయన తెలిపారు. తాను బిఆర్ఎస్ పార్టీలో చేరిన తర్వాత మొట్టమె ుదటి సారిగా తన ప్రచారాన్ని వేములకొండ నుండి ప్రారంభించడం జరుగుతుందని ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే శేఖర్ రెడ్డికి వలిగొండ మండలం నుండి మంచి మెజార్టీ ఇచ్చి అసెంబ్లీకి



పంపాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గతంలో ఏ ప్రభుత్వాలు అందించని సంక్షేమ పథకాలను బి ఆర్ ఎస్ ప్రభుత్వం అందించిన శేఖర్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరని ఆయన అన్నారు. మూడవసారి దక్షిణ భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం చరిత్ర సృష్టించబోతుందని బాలకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. కాగా ఇవాళ రాబందులు కాసుకొని కూర్చున్నారని ఏదో రకంగా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలన్న యోచనలో మేమే అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తుందని, కానీ తెలంగాణ రాష్ట్రంలో వారి పప్పులు ఉడకవని ఆయన అన్నారు. అలాగే వేముల కొండ ను ఆరూర్ మచ్చద్రిని మండలం గా శేఖర్ రెడ్డి చొరవతోనే ప్రకటించడం జరిగిందని, అందరి అభీష్టం మేరకే ఎమ్మెల్యే ఈ నిర్ణయాన్ని తీసుకున్నారని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో అందరి అభిష్టం మేరకే నిర్ణయం జరుగుతుందని ఎలాంటి అపోహాలకు గురికావద్దని ఆయన కోరారు. అదేవిధంగా ఈ ప్రాంతం మండలం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉన్నాడని ఆయన పరిస్థితి ఆగమాగంగా ఉంటుందని, ఆయన పరిస్థితి ఏంటో రెండు నెలల క్రితం ప్రజలు చూశారని, ఆయనకు అధికార ఆకాంక్ష తప్ప మండలం మీద ఎలాంటి చిత్తశుద్ధి లేదని బాలకృష్ణ రెడ్డి ధ్వజమెత్తారు. స్థానికుడినని చెప్పుకుంటున్న ఆయన ఇప్పటివరకు మండలాన్ని ఏం ఉద్ధరించాడో చెప్పాలని బాలకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. తన వ్యాపార లావాదేవీల కోసం రాజకీయాలు చేస్తున్నాడు తప్ప ప్రజల మీద చిత్తశుద్ధి ఉండి కాదని ఆయన అన్నారు. మండలంలో అనేక అభివృద్ధి పథకాలను చేపట్టిన ఘనత ఎమ్మెల్యే శేఖర్ రెడ్డికి ఉందని, ప్రతి గ్రామ గ్రామాన సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మించి ప్రజల మన్ననలను పొందాడని ఆయన అన్నారు. రాష్ట్రంలో రాబందులను ఎవరు నమ్మడం లేదని వారిని విశ్వసించలేకనే నేను కూడా తిరిగి సొంతగూటికి రావడం జరిగిందని బాలకృష్ణారెడ్డి వివరించారు. అదేవిధంగా వలిగొండ మండలం నుండి ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి విజయ దుందుభి మోగించి పదివేల మెజార్టీ సాధించడం ఖాయమని, అంతేగాక ఉద్యమకారు లందరినీ కూడా ఒక్కతాటిపైకి తీసుకొచ్చి ఈ ఎన్నికల్లో పని చేస్తామని బాలకృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైల రాజా వర్ధన్ రెడ్డి, వలిగొండ సింగిల్ విండో చైర్మన్ వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి రత్నయ్య, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ పడమటి మమతా నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ సామ రాము రెడ్డి, నాయకులు చెరుకు శివయ్య గౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డి, కుసంగి రాములు, దేగల పాండరి, కేశిరెడ్డి జనార్దన్ రెడ్డి, ఎండి అబ్దుల్ రవుఫ్, ఆకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండలో కాంగ్రెస్‌కు భారీ షాక్

**–మూకుమ్మడిగా రాజీనామాలు చేసిన నాయకులు**

**–సీనియర్ కాంగ్రెస్ నేత తండు సైదులు గౌడ్ బిఆర్‌యస్‌లో చేరిక**

**–మాజీ జడ్ పి టి సి తుమ్మల లింగస్వామి యాదవ్, నల్లగొండ యం పి పి వైస్ ప్రెసిడెంట్ జిల్లా పరమేష్**

**నల్గొండ – నవంబర్ 8 (మనం న్యూస్)** నల్లగొండ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకీ భారీ షాక్ తగిలింది.నల్లగొండ, తిప్పర్తి, కనగల్ మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీకీ రాజీనామాలు చేసి గులాబీ గూటికి చేరారు.పార్టీలో చేరిన వారిలో ఆ పార్టీ సీనియర్ నేత తిప్పర్తి మాజీ జడ్ పి టి సి తండు సైదులు గౌడ్,నల్లగొండ మండల వైస్ యం పి పి పరమేష్ మాజీ యం పి టి సి




నాగులంచ లక్ష్మణ్ రావు తదితరులు గులాబీ గూటికి చేరారు.హైదరాబాద్ లో బి ఆర్ యస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర పురపాలక మరియు ఐటీ మంత్రి కలువకుంట్ల తారకరామా రావు, రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి,జడ్ పి చైర్మన్ బండా నరేందర్ రెడ్డి తదితరుల సమక్షంలో బి ఆర్ యస్ లో చేరుతున్నట్లు ప్రకటించారు. పార్టీలో చేరిన నేతలకు మంత్రి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. పార్టీలో చేరిన తండు సైదులు గౌడ్ తిప్పర్తి సర్పంచ్ గా జడ్ పి టి సి గా విధులు నిర్వహించారు.అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకులు తండు నరసింహా గౌడ్ సర్వారం మాజీ యం పి టి సి నాగులంచ లక్ష్మణ్ రావు,పైడిమర్రి మాజీ యం పి టి సి వెంకట్ రెడ్డి,దర్వేశ్ పురం మాజీ చైర్మన్ పాలకూరి గణేష్,తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ యస్ సి సెల్ అధ్యక్షుడు పాల్వాయి సాగర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దేవరం చల్లా రెడ్డి,తిప్పర్తి గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు నకరబోయిన శ్రీను,బుద్దారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్ప మురళీధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీకి చెందిన నెల్లికంటి గంగయ్య,యాపల గూడెం ఉప సర్పంచ్ నక్కా సైదులు,దున్న లతీఫ్,ఎమ్ ఆర్ పి యస్ తిప్పర్తి అధ్యక్షుడు బొజ్జ ఎల్లయ్య,కారింగుల నరేష్ గౌడ్,పల్లె శేఖర్ ,బొంత యాదయ్య, బొంత అంజయ్య, తుమ్మల సైదులు ,దేవురపల్లి మహేష్ రెడ్డి,చింతకుంట్ల చంద్రం,గుర్రం శ్రీనివాస్ రెడ్డి,జక్కలి మల్లేష్ యాదవ్,కొండేటి అంజి, పాలడుగు లింగస్వామి,మందడి మధుసూదన్ రెడ్డి,ఇల్లేందుల శివ శంకర్, చెదురుపల్లి ప్రకాష్,అలకుంట్ల రమేష్ తదితరులు ఈ రోజు బి ఆర్ యస్ లో చేరిన వారిలో ఉన్నారు.

# ర్యాలీలకు సమావేశాలకు అనుమతి తప్పనిసరి

**– ఎస్సై లచ్చిరెడ్డి**

**మనం న్యూస్ నాంపల్లి:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నాంపల్లి పోలీసులు బుధవారం సాయంత్రం ముష్టిపల్లి, పస్నూర్, మల్లప్పరాజు పల్లి, ఎస్ డబ్ల్యూ లింగోటం, వడ్డేపల్లి, నాంపల్లి, మహమదా పురం ప్రాంతాల్లో సాయుధ పోలీసులతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాంపల్లి ఎస్సై లచ్చిరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ర్యాలీలకు సమావేశాలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలని సూచించారు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో హెడ్ కానిస్టేబుల్ నర్సింహ, కానిస్టేబుల్ సైదులు, హొంగార్డు సంధ్యతో పాటు ఇండో



టిబెట్ బార్డర్ ఫోర్స్ 30 మంది సాయుధ పోలీసులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధి లక్ష్యం..!

**– బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు**



**మిర్యాలగూడ నవంబర్ 08 (మనం న్యూస్):** మిర్యాలగూడ పట్టణ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని 42, 44, 48(సీతారాం పురం) వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 44 వార్డుల్లో సుమారు రూ.67 లక్షలతో సీసీ రోడ్లు వేయించినట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమ అభివృద్ధి పథకాలు వర్తింప చేస్తున్నట్లు డెవలప్ మెంట్ ను కొనసాగించేందుకు బీఆర్ఎస్ పార్టీకి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. మిర్యాలగూడ దశ దిశను మార్చేందుకు చేస్తున్న ప్రయత్నానికి మద్దతుగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు కోరారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, నల్లమోతు సిద్దార్థ, మాజీ మున్సిపల్ చైర్మన్ మెరుగు రోశయ్య, వార్డు కౌన్సిలర్లు, ఇంచార్జిలు పాల్గొన్నారు.

## భూపాల్ రెడ్డి 50 వేల మెజార్టీతో గెలుస్తారు బిఆర్ఏస్ నాయకులు రిజ్వాన్



**నల్గొండ నవంబర్ 8 (మనం న్యూస్)** నల్గొండ లో బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి 50 వేల మెజార్టీతో విజయం సాధిస్తారని, కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరొకసారి భువనగిరికి పంపేందుకు నల్లగొండ ప్రజలు సిద్ధంగా ఉన్నారని, టిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ ఆజాస్ ఉద్దిన్, మహమ్మద్ రిజ్వాన్ అలీ, అన్నారు. బుధవారం నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేయడం జరిగిందని నాలుగు దఫాలుగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి విజయానికి కృషి చేశామని. నల్గొండ కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలతో పార్టీ నిజమైన కార్యకర్తలకు అందుబాటులో లేకుండా పోయిందని విమర్శించారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి మైనార్టీ నాయకుల పట్ల వారికి ఎటువంటి శ్రద్ధ లేదని మండిపడ్డారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి హయాంలో వెనుక పడిందని, నాడు నేడు నల్లగొండ చూస్తే ఎంతో అభివృద్ధి చెందిందో ప్రజలకు అర్థమవుతుందని అన్నారు, ఈ సమావేశంలో సమీరుద్దీన్ ,ఎండి ఇమ్రాన్, సలీం, అజార్, ఇజాస్, అలీ, తదితరులు ఉన్నారు.

## మునుగోడు నియోజకవర్గంలో పేదరికమే లేకుండా చేస్తా పుష్పాక వెంకటయ్య



**మనం న్యూస్ నాంపల్లి:** మూడు నియోజకవర్గంలో ఉన్న 150 గ్రామాల ప్రజలందరికీ తెలియజేస్తున్నాను నేను మునుగోడు నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నాను నన్ను గెలిపిస్తే ప్రతి మునుగోడులో పేదరికం అనేది లేకుండా చేస్తాను రైతులకు ప్రతి నెల 6000 రూపాయలు వచ్చేటట్టు చూస్తాను ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తాను ప్రతి మండలంలో వంద పడకల ఆసుపత్రి ఒక డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేస్తాను అదేవిధంగా పేదరికంలో ఉన్న నిరుపేదలను ఆకలితో అలమటిస్తున్న వారిని గుర్తించి పక్షవాతంతో బాధపడుతున్న వారికి గుడ్డివారికి కుంటివారికి ఏ దిక్కు లేనటువంటి వారికి అండగా ఉంటూ వారికి ఒక నెలకు సరిపడే నిత్యవసర సరుకులను సహాయం చేస్తాను నన్ను ఎంఎల్ఏగా గెలిపిస్తే ఇంకా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వచ్చేటట్టు అసెంబ్లీకి వెళ్లి పోరాటం చేస్తాను మీ బుష్పాక వెంకటయ్య దీవెన ఫౌండేషన్ చైర్మన్ పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**దామరచర్ల నవంబర్ 8 (మనం న్యూస్):** ఈరోజు దామరచర్ల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల సోషల్ మీడియా కన్వీనర్ శివ చరణ్ ఆధ్వర్యంలో బర్త్డే కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పగిడి యాదవ్, మండల NSUI అధ్యక్షులు దినేష్ నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కుంచం శ్రీను కుటుంబాన్ని పరామర్శించిన వివేక్



**మనం, నిడమనూరు:** నిడమనూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కుంచం శ్రీను కుటుంబాన్ని బుధవారం పరామర్శించి ఆ కుటుంబానికి మనో ధైర్యన్ని మేరెడ్డి కృష్ణ ఇచ్చారు అదేవిధంగా కుటుంబాన్నికి తన వంతుగా సాయం ఉంటుందని తెలిపారు అయనవెంట కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పైళ్ల సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన మాజీ జెడ్పీటిసి



**వలిగొండ, నవంబర్ 8 (మనం న్యూస్):** వలిగొండ మండలానికి చెందిన మాజీ జెడ్పీటిసి కుసంగి రాములు బుధవారం ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, జిట్టా బాలకృష్ణారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వెంకటరెడ్డి, పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, సురకంటి వెంకటరెడ్డి, చెరుకు శివయ్య గౌడ్, సోలిపురం సాగర్ రెడ్డి, మాద శంకర్ గౌడ్, పడమటి మమత, పల్సం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పైళ్ల గెలుపుకై ఎదుళ్లగూడెంలో పైళ్ల మన్విత రెడ్డి ఇంటింటి ప్రచారం

**వలిగొండ, నవంబర్ 8 (మనం న్యూస్):** వలిగొండ మండలంలోని ఎదుళ్లగూడెం గ్రామంలో బుధవారం రాత్రి భువనగిరి బిఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపు కోసం పైళ్ల మన్విత రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయించడం జరిగిందని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం భువనగిరి బిఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి, సర్పంచ్ బోడపట్ల భారతమ్మ జాన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొంతం శ్రీనివాస్, నాయకులు సోలిపురం సాగర్ రెడ్డి, కాటేపల్లి వెంకుల గౌడ్, పడమటి మమత తదితరులు పాల్గొన్నారు.

## రహీం ఖాన్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్‌లో చేరిక

**నల్గొండ ,నవంబర్ 8( మనం న్యూస్ )** నల్లగొండ పట్టణం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని, మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్ 45వ వార్డు టిఆర్ఎస్ ఇంచార్జ రహీమ్ ఖాన్ అన్నారు. బుధవారం నల్గొండ మున్సిపాలిటీ 45 ,46 వార్డుల నుండి వివిధ పార్టీలకు చెందిన నాయకులు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో బరిగెల యాదగిరి ,మొహమ్మద్ రఫీక్, కత్తుల దిలీప్, ఏర్పుల సురేష్, నరేష్, మగవీర నాగరాజు, పద్మా ,సుశీల, రేణుక ఉన్నారు.

## భువనగిరి ఖిల్లా పై కాషాయ జెండా ఎగురవేయడం ఖాయం...

**– బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి**



**భువనగిరి, నవంబర్ 8 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి బుధవారం నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ 75 సంవత్సరాల తర్వాత భువనగిరి ఖిల్లాపై కాషాయ జెండా ఎగురవేయ్యాబోతున్నామని, బీఆర్ఎస్ పాలన అంత మవబోతుందని, స్థానిక ఎమ్మెల్యే శేఖర్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. పదో తేదిన మరో నామినేషన్ ను బిజెపి పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ తో వెళ్లి నామినేషన్ వేస్తామని అన్నారు. వీరితో పాటు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, యాదాద్రి భువనగిరి జిల్లా ఎన్నికల ఇంఛార్జి సోము వీర్రాజు, శ్రీకాంత్, బిజెపి జిల్లా అధ్యక్షులు శ్యామ్ సుందర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్ ఉన్నారు.

# అట్టహాసంగా కుంభం అనిల్ కుమార్‌రెడ్డి నామినేషన్

**– భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు**





**భువనగిరి ప్రతినిధి, నవంబర్ 8 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం భువనగిరి లోని ఆర్డీవో కార్యాలయంలో తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అనిల్ కుమార్ రెడ్డి నామినేషన్‌కు భువనగిరి నియోజకవర్గంలోని వలిగొండ, బీబీనగర్, పోచంపల్లి, భువనగిరి మండలాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు హాజరయ్యారు. గ్రామాల నుండి స్వచ్ఛందంగా అనేక వాహనాలల్లో ప్రజలు తరలిరావడంతో భువనగిరి ప్రధాన రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. అటు ఆర్డీఓ కార్యాలయం నుండి మొదలుకొని సాయిబాబా టెంపుల్ వరకు జన సందోహంగా మారిపోయింది. దీంతో పోలీసులకు కంట్రోల్ చేయడం తలనొప్పిగా మారింది. అదేవిధంగా నామినేషన్ సమయంలో భారీ సంఖ్యలో వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు రావడంతో వాహనాలు కూడా వెళ్లే పరిస్థితి లేకపోవడంతో హైదరాబాదు నుండి వచ్చే ఆర్టీసీ బస్సులు ప్రైవేట్ వాహనాలను పోలీసులు బైపాస్ రోడ్డు నుండి దారి మళ్లించారు. ఈ సందర్భంగా అభ్యర్థి అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తన నామినేషన్ కోసం నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంత మందిని చూస్తుంటే తన గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు అన్ని వర్గాల ప్రజలు, ఉద్యోగులు, నిరుద్యోగులు, యువతి యువకులు సిద్ధమయ్యారని, ఇక రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వ మేనని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలు ఈసారి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండం సంజీవరెడ్డి, పోత్నాక్ ప్రమోద్ కుమార్, తంగేళ్లపల్లి రవికుమార్, బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి, వలిగొండ ఎంపీపీ నూతి రమేష్, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల నరసింహ, వలిగొండ మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్, మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, బొల్ల శ్రీనివాస్, బత్తిని లింగయ్య, కాసుల వెంకన్న, కొండూరు సాయి, బద్దం సంజీవరెడ్డి, గరిసె రవి, పోచంపల్లి, బీబీనగర్, భువనగిరి మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మాయ మాటలను ప్రజలు నమ్మొద్దు

**-ఏపీ బీజేపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ జనరల్ సెక్రెటరీ మధుకర్**

**-కోమటిరెడ్డి, కంచర్ల ప్రజలను ఓట్లు అడిగే పరిస్థితి లేదు**

**-బిజెపి నల్గొండ అసెంబ్లీ అభ్యర్థి మాదగాని శ్రీనివాస్ గౌడ్**



**నల్గొండ -నవంబర్ 8 (మనం ప్రతినిధి)** రాష్ట్రంలో ఏళ్ల తరబడి పాలించిన కాంగ్రెస్, గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీల మాయమాటలను ప్రజలు నమ్మవద్దని ఆంధ్రప్రదేశ్ బిజెపి ఆర్గనైజింగ్ జనరల్ సెక్రెటరీ మధుకర్ జీ అన్నారు. బుధవారం నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు సాగర్ రోడ్డులో ఉన్న చింతబాయి గూడెం, భాగ్యనగర్, లాలాయిగూడెం నల్గొండ బిజెపి అసెంబ్లీ అభ్యర్థి శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుకర్ జీ మాట్లాడుతూ పేదల పక్షపాతిగా కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో సుపరిపాలన అందిస్తున్న బిజెపికి ఓటు వేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. కరోనా సమయంలో ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన నెలకొన్నా కానీ దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రజలందరికీ ఉచిత వ్యాక్సిన్ అందించి ప్రాణాలు కాపాడిన ఘనత బిజెపిదే అన్నారు. వ్యాక్సిన్ తోపాటు పేదలందరికీ ఉచిత రేషన్ అందించి ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చిన బిజెపిని తెలంగాణలో కూడా ఆదరించాలన్నారు. బిజెపి నల్గొండ అసెంబ్లీ అభ్యర్థి మాదగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి స్థానికులు కాదని వేరే నియోజకవర్గం నుంచి వచ్చి నల్గొండను దోచుకునేందుకు ఆరాటపడుతున్నార న్నారు. నాడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేడు కంచర్ల భూపాల్ రెడ్డి అభివృద్ధి పేరుతో వేల కోట్లను దోచుకున్నారని అలాంటి వారికి నల్గొండలో ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ మధుకర్ జీ. గారు, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు గోలీ మధుసూదన్ రెడ్డి గారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్, పోతేపాక సాంబయ్య,జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరిచారి, అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకణాల నాగిరెడ్డి, కౌన్సిలర్లు దాసరి సాయి, వార్డు శక్తి కేంద్ర ఇన్చార్జి గోపగోని మహేష్, కన్నెబోయిన శంకర్, చేర్మిరాల భాస్కర్,కునుకుంట్ల యాదగిరి, చిన్నాల భాస్కర్, బోడ వంశీ, బత్తుల శ్రీశైలం, జోగు అంజయ్య, పెరిక ముని కుమార్,ఆవుల మధు పాల్గొన్నారు.

# బీసీ బందు దళిత బందుకు అర్హులందరికీ అందిస్తా

**-గెలిచిన వెంటనే చొల్లేరు గ్రామాన్ని దత్తత తీసుకుంటా**

**– ఎన్నికల ప్రచారంలో గొంగిడి సునీత**





**యాదగిరిగుట్ట ,నవంబర్ 8 (మనం న్యూస్)** ఆలేరు నియోజకవర్గాన్ని నాలుగు వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందని నియోజకవర్గంలోని రాజాపేట మండలంలోని గ్రామాలలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను చేశానని ఇంకొద్దిగా చేయాల్సినటువంటి అవసరం ఉన్నదని చల్లారు గ్రామాన్ని గెలిచిన వెంటనే దత్తత తీసుకుంటానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆలేరు నియోజకవర్గం రాజాపేట మండలంలోని రఘునాథపురం, చల్లూరు, బేగంపేట, రేణిగుంట, రాజాపేట, కొండారెడ్డి చెరువు, పుట్టగూడెం ,మల్లగూడెం, సింగారం, కొత్తజాల, జాల పాముకుంట పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలలోని మహిళలు యువతులు గొంగిడి సునీతకు మంగళ హారతులతో నీరాజనాలు పట్టారు. అడుగడుగునా గొంగిడి సునితకు జననీరాజనాలు అందాయి. గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున ప్రజలు నీరాజనాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఏ మాట చెప్పినా మాటకు కట్టుబడే వ్యక్తి అని ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే కాకుండా ప్రజలకు అవసరమైనటువంటి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేసేటువంటి పథకాలను తీసుకువచ్చి వాటిని అమలు చేస్తారని అన్నారు. అదేవిధంగా మూడవసారి ఎన్నో కొత్త పథకాలను తీసుకురావడం జరిగిందని వాటిని అమలు చేసే బాధ్యత కూడా కేసీఆర్ దేనిని అన్నారు. ఈమధ్య కొంతమంది వ్యక్తులు వచ్చి ఏవేవో మాటలు మాట్లాడుతున్నారని ఇతర పార్టీ నాయకులు కూడా మేము అది ఇస్తాం ఇదిస్తామని వస్తారని వారు గెలిస్తే ఇక్కడ ఉండరని వారి మాటలకు వారి ప్రలోభాలకు ప్రజలు లొంగవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.